News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

# CK NEWS
చంద్ర కాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 03 | సంచిక :63 | ఖమ్మం | సోమవారం, ఏప్రిల్ 21, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad



త్వరలో ఆర్టీసీలో 3,038 ఉద్యోగాల

## భర్తీకి నోటిఫికేషన్

- ఎస్సీ వర్గీకరణ ప్రక్రియతో కొంత ఆలస్యం
- సాధ్యమైనంత తొందరలోనే భర్తీ ప్రక్రియ పూర్తి
- మహాలక్ష్మి స్కీంతో మహిళలకు రూ.5,500 కోట్లు ఆదా
- మంత్రి పొన్నం ప్రభాకర్

ఆర్టీసీలో ఖాళీలను భర్తీ చేస్తా మని, ఇందులో భాగంగా త్వరలోనే 3,038 ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ.. ఉద్యోగాల భర్తీకి ఇప్పటికే ప్రభుత్వ అనుమతి వచ్చిందన్నారు. సాధ్యమైనంత త్వరలోనే భర్తీ ప్రక్రియను పూర్తి చేస్తామన్నారు. 'సీఎం రేవంత్ రెడ్డి నాయ కత్వంలో ప్రజా పాలన ప్రభుత్వం ఆర్టీసీ లో మహిళలకు ఉచిత ప్రయాణం అందిస్తుంది. ఇప్పటివరకు ఆరీస్టీలో 165 కోట్ల మంది మహిళలు ఫ్రీ బస్సు జర్నీని చేశారు. 5500 కోట్లను మహిళలకు ఆదా చేసింది. దీని ద్వారా ఆర్టీసీ లో మహిళా ప్రయాణికుల సంఖ్య భారీగా పెరిగింది. ఆర్టీసీలో సుదీర్ఘ కాలం తర్వాత ప్రభుత్వం ఉద్యోగాల భర్తీ ప్రక్రియ గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం సంతోషకరం. సీఎం రేవంత్రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 11 కి, డిప్యూటీ భట్టి విక్రమార్కలకు నిరుద్యోగుల తరుపున ప్రత్యేక ధన్యవాదాలు. ప్రభుత్వం ఆర్టీసీ ఉద్యోగాలు భర్తీ చేయాలని భావించి నప్పుడు ఎస్సీ వర్గీకరణ

వివరాలు 2లో..

# కేసీఆర్ ఓటమితో తెలంగాణకు నష్టం



కాంగ్రెస్‌ను గెలిపించి అన్నంలో మన్నుపోసుకున్నం

రేవంత్ ఫ్రీ బస్ పెట్టి ఆడ బిడ్డలు తన్నుకునే పరిస్థితి తెచ్చిండు

చంద్రబాబు మంచోడు.. ఉమ్మడి ఏపీ సీఎంగా ఉన్నప్పుడు మంచి పనులు చేసిండు

## కేసీఆర్‌ను సీఎం చేసుకోవటం ప్రజలకు చారిత్రక అవసరం

ఆహానా పెళ్లంట సినిమాలో కోడి కథలా రేవంత్ పాలన

నా భూములు ఉన్నాయని

ఎయిర్ పోర్ట్ మెట్రో రద్దు చేసిండట

ఇకమీ ఆటలు సాగవు ..త్వరలో ఉప ఎన్నికలు ఖాయం

తెలంగాణ భవన్‌లో మాజీ మంత్రి కేటీఆర్

వివరాలు 2లో..

గత ఎన్నికల్లో బీఆర్ఎస్, కేసీఆర్ ఓటమితో తెలంగాణకే ఎక్కువ నష్టం జరిగిందని మాజీ మంత్రి. బీఆర్ఎస్వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ ను గెలిపించి తినే అన్నంలో మన్నుపోసుకున్నామని.. రాబోయే ఎన్నికల్లో మళ్లీ కేసీఆర్ను ముఖ్యమంత్రి చేసు కోవడం చారిత్రక అవసరం అన్నారు.. ఆహా నా పెళ్లంట సినిమాలోకోడి కథలా రేవంత్ పాలన ఉందని సెటైర్వేశారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలు ఎన్ని కథలు చెప్పినా ఔటర్ రింగ్ రోడ్డు లోపలి ప్రజలు వారి వలలో పడలేదని తెలిపారు. తెలంగాణ భవన్లో కేటీఆర్మాట్లాడుతూ 'అధికారం ఎవరికీ శాశ్వతం కాదు. మంచి చేస్తే ఎవరైనా

## తెలంగాణలో రెండు రోజులు వర్షాలు.. ఎల్లో అలెర్ట్ జారీ



తెలంగాణలో రాబోయే రెండు రోజులు వ ర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపిం ది. ఆదివారం (ఏప్రిల్ 20) సాయంత్రం హైదరాబాద్ నగరంతోపాటు దాని చుట్టు పక్కల ప్రాంతాలు, తెలంగాణలో పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు పడే ఛాన్స్ ఉందని ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం ఉంది. జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి జిల్లాలో పలు ప్రాంతాల్లో వర్షాలు

వివరాలు 2లో..


జమ్మూ కాశ్మీర్‌లో వానల బీభత్సం..

## విరిగిపడిన కొండచరియలు.. ముగ్గురు సజీవ సమాధి



జమ్మూకాశ్మీర్‌లో భారీ వర్షాలు భీభత్సం సృష్టించాయి. ఆదివారం (ఏప్రిల్20) తెల్లవారు జామున రాంబన్ జిల్లా వ్యాప్తంగా భారీ వర్షాల కారణంగా వరదలు సంభవించాయి. నష్రీ, బనిహాల్ ప్రాంతాల మధ్య దాదాపు 12చోట్ల కొండచరియలు విరిగిపడ్డాయి. సమీప ప్రాంతాలు బురదల్లో చిక్కుకుపోయాయి. జమ్మూ, శ్రీగర్ హైవేపై రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి.

వివరాలు 2లో..



పేద ముస్లింలకు న్యాయం జరగాలనే

## వక్ఫ్ చట్ట సవరణ బిల్లు

- వక్ఫ్ బిల్లుకు వ్యతిరేక ఆందోళనల వెనుక కాంగ్రెస్ హస్తం ఉందని ఆరోపణ
- మత కల్లోలాలు జరగాలని కాంగ్రెస్ చూస్తోందని బండి సంజయ్ ఆగ్రహం
- వక్ఫ్ ఆస్తులను మజ్లిస్ పార్టీ దోచుకుందని వ్యాఖ్యలు

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ ధ్వజమెత్తారు. వక్ఫ్ ఆస్తులు కొల్లగొట్టిన బడా చోర్ నేతలకు రేవంత్ రెడ్డి మద్దతు ఇస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వక్ఫ్ సవరణ చట్టం బిల్లుకు వ్యతిరేకంగా ఆందోళనల వెనుక కాంగ్రెస్ హస్తం ఉందని ఆరోపించారు. మత కల్లోలాలు జరగాలని కాంగ్రెస్ చూస్తోందని మండిపడ్డారు. వక్ఫ్ ఆస్తులను మజ్లిస్ పార్టీ దోచుకుందని, వక్ఫ్ భూములతో ముస్లింలకు ఏం లాభం చేకూర్చారో చెప్పాలని బండి సంజయ్ నిలదీశారు. మరోవైపు, సీఎం రేవంత్ రెడ్డి జపాన్ లో పర్యటిస్తుండడం పట్ల బండి సంజయ్ విమర్శనాస్త్రాలు సంధించారు. అకాల వర్షాలతో రైతులు కష్టాల్లో ఉంటే రేవంత్ రెడ్డి విదేశీ పర్యటనలా? అని మండిపడ్డారు. లక్ష కోట్లు తెస్తామని చెప్పడమే తప్ప ఎక్కడా ఆచరణలో కనిపించడం లేదని విమర్శించారు.

వివరాలు 2లో..

## హైదరాబాదులో ప్రైవేట్ బస్ ఓనర్ల సమావేశం.. తనను పిలవలేదంటూ జేసీ ప్రభాకర్ రెడ్డి ఆగ్రహం

- ప్రైవేట్ బస్ ఓనర్లలో కొందరు చేతకానివాళ్లు ఉన్నారంటూ జేసీ తీవ్ర వ్యాఖ్యలు
- అలాంటి అసమర్థులే బస్సులు లీజుకు ఇస్తుంటారని వ్యాఖ్యలు
- లీజుకు ఇచ్చిన బస్సులు అనంతపురం జిల్లాలో తిరగనివ్వబోమని హెచ్చరిక
- సొంత బస్సులైతేనే తిరగనిస్తామని స్పష్టీకరణ



ప్రైవేట్ బస్సులను లీజుకు ఇచ్చే పద్ధతిపై టీడీపీ సీనియర్ నేత, తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. కొందరు ప్రైవేట్ బస్సు యాజమాన్యాల తీరుపై ఆయన ఘాటు వ్యాఖ్యలు చేశారు. హైదరాబాద్‌లో ప్రైవేట్ బస్సు యజమానులు నిర్వహించిన సమావేశాన్ని ప్రస్తావిస్తూ, తనను ఆ సమావేశానికి పిలవకపోవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ సమావేశానికి ఆహ్వానించకపోయినా తనకు ఎలాంటి నష్టమూ లేదని అన్నారు.

వివరాలు 2లో..

## ఏపీ, తెలంగాణలో ఘనంగా చంద్రబాబు పుట్టినరోజు వేడుకలు

- ఏపీ సీఎం చంద్రబాబు 75వ పుట్టినరోజు
- మంగళగిరిలోని పార్టీ ప్రధాన కార్యాలయంలో చంద్రబాబు బర్త్‌డే వేడుకలు
- 75 కిలోల కేక్ కట్ చేసిన టీడీపీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు
- హైదరాబాద్‌లోని ఎన్‌టీఆర్ ట్రస్టు భవన్‌లో సంబరాలు

వివరాలు 2లో..





## వలలో పడిన 32.5 కిలోల బొచ్చ చేప

మనోడికి సండే రోజు చేపల వేట అదిరిపోయింది!

- రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఓ జాలరికి భారీ చేప దొరికిన వైనం
- భారీ చేపను చూసేందుకు తండోపతండలుగా తరలివస్తున్న ప్రజలు

వివరాలు 2లో..

## చంద్రబాబు గురించి ఈ విషయం ఒకరిద్దరికే తెలుసు

- చంద్రబాబు పుట్టినరోజు
- విషెస్ తెలియజేసిన కేంద్ర సహాయమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్
- అమెరికాలో చాలామందికి చంద్రబాబు ఫీజులు కడుతుంటారని వెల్లడి



ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు గురించి కేంద్ర సహాయ మంత్రి, డాక్టర్ పెమ్మ సాని చంద్రశేఖర్ ఒక ఆసక్తిక రమైన విషయాన్ని వెల్లడించారు. అమెరికాలో చాలామందికి చంద్రబాబు ఫీజులు కడుతుంటారని తెలిపారు. ఉన్నత విద్య అభ్యసించేందుకు వెళ్లిన ఎంతో మంది తెలుగు విద్యార్థులకు చంద్రబాబు

వివరాలు 2లో..

## చంద్రబాబుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన రేవంత్ రెడ్డి, షర్మిల

- చంద్రబాబు పుట్టినరోజు
- సోషల్ మీడియాలో ఎక్కడ చూసినా చంద్రబాబుకు బర్త్ డే విషెస్
- ట్వీట్లు చేసిన రేవంత్ రెడ్డి, షర్మిల



ఏపీ సీఎం, తెలుగుదేశం పార్టీ జాయ అధినేత చంద్ర బాబు (ఏప్రిల్ 20) పుట్టిన రోజు జరుపుకుంటున్నారు. ఈ సందర్భంగా ఆయన కు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. "ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయు డు గారికి

వివరాలు 2లో..

# కేసీఆర్ ఓటమితో తెలంగాణకు నష్టం

- మొదటి పేజీ తరువాయి

అభినందిస్తారు. గతంలో వైఎస్సార్, చంద్రబాబు నాయుడు మంచి పనులు చేశారు. వారిని గుర్తుచేసుకోవాల్సిన అవసరం ఉంది. గతంలో వారు చేసిన మంచిపనులుంటే కేసీఆర్ కొనసాగించారు. కానీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం కేసీఆర్ ఆనవాళ్లు తుడిచివేస్తామంటే రాజరికం అన్నట్లే లెక్క. రాష్ట్ర ప్రభుత్వానికి అన్ని నెగిటివ్ పనులే తప్ప పాజిటివ్ పనులు లేవు. రేపంత్ ఫ్రీ బస్ పెట్టి ఆడ బిడ్డలు తన్నుకునే పరిస్థితి తె చ్చిండ్రు. అత్తాకోడళ్లకు పంచాది పెట్టిండు. నా భూములు ఉన్నాయని ఎయిర్ పోర్ట్ మెట్రో రద్దు చేశారట. మూసీ ప్రక్షాళన వద్దనడం లేదు. కానీ 'మింగమెతుకులేదు మీసాలకు సంపెంగ నూనె' అన్న చందంగా సంక్షేమ పథకాలు నిధులు లేకుండా పోజులు ఎందుకు?' అని ప్రశ్నించారు.

**బీజేపీ, కాంగ్రెస్.. రెండూ శత్రువులే**

'మతం పేరు ఎత్తకుండా ఓట్లు అడిగే దమ్ము బీజేపీకి ఉందా? 11 ఏండ్లుగా ప్రధాని మోదీ రాష్ట్రానికి చేసేందేమీ లేదు. మీ ఆటలు కూడా ఎన్నో రోజులు సాగవు. నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియాగాంధీ, రాహుల్ గాంధీపై ఈడీ ఛార్జ్ షీట్ వేస్తే రేవంత్ రెడ్డి సైలెంట్ గా ఉన్నారు. రాబోయే రోజుల్లో జరిగే పరిణామాలకు ఇది సంకేతమా? తెలంగాణకు బీజేపీ, కాంగ్రెస్ రెండూ శత్రువులే. చేవెళ్ల, రాజేంద్రనగర్ నియోజకవర్గాలకు ఉప ఎన్నికలు ఖాయం' అని స్పష్టం చేశారు.

## తెలంగాణలో రెండు రోజులు వర్షాలు.. ఎల్లో అలెర్ట్ జారీ

- మొదటి పేజీ తరువాయి

పడొచ్చని వాతావారణ శాఖ తెలిపింది. కొత్తగూడెం, ఖమ్మం, నల్లగొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రిభువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్, వికారాబాద్ , సంగారెడ్డి , మెదక్, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాలో పలు చోట్లు వర్షాలు కురుస్తాయని ఐఎండీ హైదరాబాద్ శాఖ తెలిపింది. (సోమవారం) కూడా వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని ఐఎండీ ప్రకటించింది. ఉరుములు,
మెరుపులు, బలమైన ఈదురు గాలులతో భారీ వర్షాలు పడే అవకాశం ఉందని తెలిపింది. నల్లగొండ,
సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్ జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో గంటలకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంగతో ఈదురు గాలులతో పిడుగులు పడే ఛాన్స్ ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది.

## త్వరలో ఆర్‌టీసీలో 3,038 ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్

- మొదటి పేజీ తరువాయి

ప్రక్రియ కొనసాగు తుండటంతో ఆర్టీసీ ఉద్యోగాల నోటిఫికేషన్ ఆలస్యం అయింది. ఇప్పుడు ఎస్సీ వర్గీకరణ పూర్తి కావడంతో సీఎం రేవంత్ రెడ్డి నాయక త్వంలో ప్రభుత్వం భారీగా ఉద్యోగ నియామకా లు చేపట్టింది. అందులో భాగంగా త్వరలోనే ఆర్టీసీ ఉద్యోగాలకు నోటిఫికేషన్ రానుంది. ఇప్పటికే ప్రజా పాలన ప్రభుత్వం లో నిరుద్యోగు లకు పెద్దపీట వేస్తూ దాదాపు 60 వేలకు పైగా ఉద్యోగాలను భర్తీ చేసింది. ఇప్పుడు మరోసారి భారీస్థాయిలో ఉద్యోగాల నోటిఫికేషన్లు జాబ్ క్యాలెండర్ ప్రకారం విడుదల చేయనుంది. నిరుద్యోగులు సద్వినియోగం చేసుకొని బాగా ప్రిపేర్ కావాలి. ' అని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.
టీజీఆర్‌టీసీలో ఖాళీగా ఉన్న పోస్టులను త్వరలోనే భర్తీ చేస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. అతి త్వరలోనే 3,038 ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ జారీ చేస్తామన్నారు. వీటిలో డ్రైవర్-2,000, శ్రామిక్స్-743, డిప్యూటీ సూపరింటెండెంట్ (మెకానిక్)-114, డిప్యూటీ సూపరింటెండెంట్ (ట్రాఫిక్)-84, డిపో మేనేజర్/ అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్-25, అసిస్టెంట్ ఇంజనీర్ (సివిల్)-23, అసిస్టెంట్ మెకానికల్ ఇంజనీర్-15, సెక్షన్ ఆఫీసర్ (సివిల్)-11, మెడికల్ ఆఫీసర్ (జనరల్)-07, మెడికల్ ఆఫీసర్ (స్పెషలిస్ట్)-07, అకౌంట్స్ ఆఫీసర్-06 పోస్టులు ఉన్నాయని మంత్రి తెలిపారు.

## జమ్మూ కాశ్మీర్‌లో వానల బీభత్సం..
# విరిగిపడిన కొండచరియలు..
# ముగ్గురు సజీవ సమాధి

- మొదటి పేజీ తరువాయి

ఈ వరదల్లో ముగ్గురు మృతి చెందారు. దాదాపు 200 మందిని వరదలనుంచిరక్షించారు. రాంబన్‌లోని సెరి బాగ్నా లో మేఘాల విస్ఫోటనం సంభవించింది. దీంతో పెద్ద ఎత్తున వరదలు సంభవించాయి. ఈ వరద్లో అకిబ్ అహ్మద్ ,మొహమ్మద్ సాకిబ్ సహా ముగ్గురు మరణించారని అధికారులు తెలిపారు. మరికొందరు గల్లంతై ఉండొచ్చని అనుమానిస్తున్నారు. %ూణ=ఖీ% బృందాలు సహాయక చర్యలు ముమ్మరం చేశాయి. చంబా సేరిలో ముగ్గురు పిల్లలు వరదల్లో చిక్కుకున్నట్లు వారిని సురక్షితంగా తీసుకువచ్చేందుకు ప్రయత్నిస్తున్నట్లు అధికారులు తెలిపారు. %జ్రాఖీ% ,స్థానిక పోలీసు సిబ్బంది,%ూణ=ఖీ% సిబ్బంది ప్రభావిత ప్రాంతాల్లో సహాయకచర్యలు చేపట్టాయి.
జమ్మూ-శ్రీనగర్ జాతీయ రహదారిపై కొండచరియలు విరిగిపడటంతో రాకపోకలు నిలిచిపోయాయి. రహదారి సొరంగం ముందు కొండచరియలు విరిగిపడటంతో సహాయ చర్యలు
తీవ్ర ఇబ్బందులు ఏర్పడ్డాయి. భారీ వర్షాలతో నష్రీ బనిహాల్ మధ్య ప్రాంతం అత్యధికంగా ప్రభావితం అయింది. పంథియాల్ సమీపంలోని రోడ్డులో ఒక భాగం పూర్తిగా కొట్టుకుపోయింది. కాశ్మీర్‌ను దేశంలోని మిగిలిన ప్రాంతాలతో కలిపే ఏకైక రహదారి, 250 కిలోమీటర్ల కీలకమైన హైవే వెంట వందలాది మంది ప్రయాణికులు చిక్కుకుపోయారని అధికారులు తెలిపారు. చిక్కుకుపోయిన వారందరినీ సురక్షితంగా తరలించారు. వాతావరణం మెరుగుపడి రోడ్డు పునరుద్ధరించబడే వరకు ప్రయాణికులు ఆ మార్గంలో వెళ్లకూడదని హెచ్చరించారు.

# ఏపీ, తెలంగాణలో ఘనంగా చంద్రబాబు పుట్టినరోజు వేడుకలు

ఏపీ సీఎం, టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు 75వ పుట్టినరోజు. దీంతో రెండు తెలుగు రాష్ట్రాల్లో సీబీఎన్ జన్మదిన వేడుకలను టీడీపీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఆలయాల్లో నేతలు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. అలాగే పార్టీ ఆఫీసుల్లో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకుంటున్నారు. మంగళగిరిలోని పార్టీ ప్రధాన కార్యాలయంలో పార్టీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు చంద్రబాబు బర్త్‌డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఏకంగా 75 కిలోల కేక్ ను కట్ చేయడం విశేషం. ఈ వేడుకల్లో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, మంత్రి అచ్చెన్నాయుడు, వర్ల రామయ్య, అశోక్ బాబు, టీడీ జనార్ధన్, ఏవీ రమణ, నన్నపనేని రాజకుమారి, వీవీవీ చౌదరి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విజినరీ లీడర్ చంద్రన్న పేరిట ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్‌ను నేతలు వీక్షించారు. హైదరాబాద్‌లోని ఎన్‌టీఆర్ ట్రస్టు
భవన్‌లో చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ఏపీ మాజీ మంత్రి సోమిరెడ్డి, టీటీడీ బోర్డు సభ్యుడు నర్సిరెడ్డి, పార్టీ నేత అరవింద్ కుమార్ గౌడ్, నందమూరి సుహాసిని హాజరయ్యారు.
అటు తిరుమల అలిపిరి మార్గంలో కూడా టీడీపీ కార్యకర్తలు ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా భారీగా కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు చేశారు. ఇక చంద్రబాబు పుట్టినరోజు సందర్భంగా ఆయనకు సోషల్ మీడియా వేదికగా బర్త్‌డే విషెస్ వెల్లువెత్తుతున్నాయి. వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు చంద్రబాబుకు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్నారు.

# ధైర్యం, సత్యాన్ని వారసత్వంగా పొందా..

- మొదటి పేజీ తరువాయి

సత్యం కోసం నిలబడాలని నేర్పారు" అని తెలిపారు. "నెహ్రూ కేవలం రాజకీయవేత్త మాత్రమే కాదు. ఆయన ఒక అన్వేషకుడు, ఆలోచనాపరుడు. ప్రమాదంలోకి నవ్వుతూ నడిచి, మరింత బలంగా బయటకు వచ్చిన వ్యక్తి. అందుకే అన్వేషించడం, ప్రశ్నించడం, ఆసక్తితో పరిశీలించడం వంటివి నా రక్తంలోనే ఉన్నాయి" అని రాహుల్ పేర్కొన్నారు. నెహ్రూ గురించి తన నాన్నమ్మ, మాజీ ప్రధాని ఇందిరా గాంధీ చెప్పిన విషయాలనూ ఆయన గుర్తు చేసుకున్నారు. "నెహ్రూతోపాటు గాంధీ, అంబేద్కర్, పటేల్, బోస్ వంటి మహనీయులు కూడా భయాన్ని ఎలా జయించాలన్నది మనకు నేర్పారు. గాంధీ సత్యం తప్ప మరేమీ లేకుండా బ్రిటిష్ సామ్రాజ్యాన్ని ఎదిరించారు.
మీరు కూడా అహింసకు కట్టుబడి ఉంటే, సత్యమే మీ ఏకైక ఆయుధం అవుతుంది" అని ఆయన పేర్కొన్నారు. "నేడు ఇండియాలో సత్యం ప్రమాదంలో పడింది. అందుకే నేను దాని కోసమే నిలబడాలని నిర్ణయించుకున్నాను. అందుకోసం ఎంత మూల్యం చెల్లించుకునేందుకైనా సిద్ధం" అని రాహుల్ తెలిపారు.

## వలలో పడిన 32.5 కిలోల బొచ్చ చేప

- మొదటి పేజీ తరువాయి

రోజూలాగే జీవనోపాధి కోసం మిడ్ మానేరు జలాశయంలో చేపల వేటకు వెళ్లిన ఓ మత్స్యకారుడికి ఊహించని అనుభవం ఎదు రైంది. వల లాగుతుండగా అది విపరీతంగా బరువుగా అనిపించడంతో మొదట ఆందోళన చెందినా, ఒడ్డుకు చేర్చాక అందులోని భారీ చేపను చూసి ఆశ్చర్యపోయాడు. ఈ సంఘటన రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండలంలో ఆదివారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే... తంగళ్లపల్లి గ్రామానికి చెందిన గోలాడ నరేశ్ అనే మత్స్యకారుడు నిత్యం మిడ్ మానేరు జలాశయంలో చేపలు పడుతూ జీవనం సాగిస్తున్నాడు. ఆదివారం ఉదయం కూడా యథావిధిగా తన పడవలో జలాశయంలోకి వెళ్లి వల విసిరాడు. కొంత సమయం తర్వాత వల లాగేందుకు ప్రయత్నించగా, అది అసాధారణంగా బరువుగా ఉండటాన్ని గమనించాడు. ఏదో పెద్ద చేపే పడిందని భావించినా, ఇంత బరువు ఉంటుందని ఊహించలేదు. వల చిరిగిపోతుందేమోనన్న భయంతో, ఒంటరిగా లాగడం కష్టమని గ్రహించి, సమీపంలో ఉన్న మరో జాలరి సహాయం తీసుకున్నాడు. ఇద్దరు కలిసి అతి కష్టం మీద వలను ఒడ్డుకు లాగారు. వలలో చిక్కుకున్న భారీ చేపను చూసి నరేశ్‌తో పాటు అక్కడున్నవారు నివ్వెరపోయారు. అది భారీ సైజులో ఉన్న 'బొచ్చ' చేప. వెంటనే ఆ చేపను తూకం వేయగా, అది సరిగ్గా 32.5 కిలోల బరువు తూగింది. సాధారణంగా మిడ్ మానేరులో 5 నుంచి 10 కిలోల చేపలు దొరుకుతాయని, కానీ ఇంత పెద్ద చేప చిక్కడం చాలా అరుదని నరేశ్, ఇతర మత్స్యకారులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ భారీ చేప వార్త క్షణాల్లో చుట్టుపక్కల గ్రామాలకు పాకింది. నరేశ్ ఆ చేపతో దిగిన ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఇంత పెద్ద చేపను చూసేందుకు స్థానికులు, గ్రామస్తులు నరేశ్ ఇంటికి తరలివచ్చారు. సముద్రంలో దొరికేంత పెద్ద చేప తమ మిడ్ మానేరులో లభించడంపై వారు ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఈ భారీ చేప నరేశ్‌కు నిజంగా జాక్‌పాట్ లాంటిదని పలువురు వ్యాఖ్యానించారు.

## చంద్రబాబుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన రేవంత్ రెడ్డి, షర్మిల

- మొదటి పేజీ తరువాయి

హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు. ఆ భగవంతుడు మీకు ఆయురారోగ్యాలను ప్రసాదించాలని, ప్రజలకు మరింత సేవ చేసే శక్తినివ్వాలని కోరుకుంటున్నాను" అంటూ రేవంత్ రెడ్డి ట్వీట్ చేశారు. ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల కూడా చంద్రబాబుకు బర్త్ డే విషెస్ తెలిపారు. "ముఖ్యమంత్రి చంద్రబాబు గారికి 75వ జన్మదిన శుభాకాంక్షలు. ఆ భగవంతుడు మీకు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని, ఆనందాన్ని ఇవ్వాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నా" అంటూ ఎక్స్ లో పోస్టు చేశారు.

## హైదరాబాదులో ప్రైవేట్ బస్ ఓనర్ల సమావేశం.. తనను పిలవలేదంటూ జేసీ ప్రభాకర్ రెడ్డి ఆగ్రహం

- మొదటి పేజీ తరువాయి

ఈ మీటింగ్ పెట్టిన బస్సు ఓనర్లకు ఎవరికీ సరైన అవగాహన లేదని విమర్శించారు. బస్సులను ఎలా నడపాలో తనకు బాగా తెలుసని జేసీ ప్రభాకర్ రెడ్డి వ్యాఖ్యానించారు. అయితే, ప్రైవేట్ బస్సు యజమానుల్లో కొందరు చేతకాని వాళ్ళు ఉన్నారని, వారి అసమర్థత కారణంగానే ప్రైవేట్ బస్సు రవాణా రంగం నష్టాలను చవిచూస్తోందని ఆయన ఆరోపించారు. అటువంటి వారే తమ బస్సులను లీజుకు ఇస్తున్నారని విమర్శించారు. బస్సులను లీజుకు ఇచ్చే విధానాన్ని తాను పూర్తిగా వ్యతిరేకిస్తున్నట్లు జేసీ స్పష్టం చేశారు. ముఖ్యంగా, లీజుకు తీసుకున్న బస్సులను అనంతపురం జిల్లాలో ఎట్టి పరిస్థితుల్లోనూ తిరగనివ్వబోమని ఆయన తీవ్రంగా హెచ్చరించారు. "లీజుకు ఇచ్చిన బండ్లు అనంతపురం జిల్లాలో తిరగడానికి వీల్లేదు. ఎలా తిప్పుతారో చూస్తాం. సొంత బస్సులైతేనే తిరగాలి" అంటూ స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో సమావేశమైన బస్సు యజమానుల సంఘం, ముందుగా బస్సులను లీజుకు ఇవ్వకూడదనే అంశంపై స్పష్టమైన తీర్మానం చేయాలని జేసీ ప్రభాకర్ రెడ్డి డిమాండ్ చేశారు. ఆ తర్వాతే ఇతర విషయాల గురించి మాట్లాడాలని సూచించారు. బస్సు అసోసియేషన్‌లో ఎవరున్నా సరే, లీజు పద్ధతిని మాత్రం అనుమతించకూడదని ఆయన గట్టిగా చెప్పారు.

## భారత పర్యటనకు వస్తున్న అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్

:అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ రేపు (ఏప్రిల్ 21) భారత పర్యటనకు వస్తున్నారు. జేడీ వాన్స్ ఈ పర్యటనకు కుటుంబ సమేతంగా వస్తుండడం విశేషం. జేడీ వాన్స్ అర్ధాంగి ఉష భారత సంతతి మహిళ అని తెలిసిందే.
జేడీ వాన్స్ సోమవారం నాడు ఢిల్లీలోని పాలం ఎయిర్ పోర్టులో దిగనున్నారు. అమెరికా ఉపాధ్యక్షుడికి ఘన స్వాగతం పలికేందుకు భారత వర్గాలు సిద్ధమవుతున్నాయి. జేడీ వాన్స్ కు కేంద్ర కేబినెట్ సీనియర్ మంత్రి స్వాగతం పలుకుతారని తెలుస్తోంది. అమెరికా ఉపాధ్యక్షుడి పర్యటన భారత్ లో నాలుగు రోజుల పాటు కొనసాగనుంది. ఈ నెల 21 నుంచి 24 వరకు ఆయన భారత్ లో వివిధ కార్యక్రమాల్లో పాల్గొంటారు. జేడీ వాన్స్ కుటుంబం భారత్ లో పలు చారిత్రక ప్రదేశాలను సందర్శించనుంది. రేపు జేడీ వాన్స్ ఢిల్లీలోని స్వామినారాయణ్ అక్షర్ ధామ్ ఆలయాన్ని సందర్శించనున్నారు. దేశ రాజధానిలోని పలు చేనేత ఉత్పత్తుల దుకాణాలను సందర్శించనున్నారు.
సోమవారం సాయంత్రం 6.30 గంటలకు వాన్స్ ప్రధాని మోదీ నివాసానికి చేరుకోనున్నారు. అమెరికా-భారత్ ద్వైపాక్షిక సంబంధాలపై ప్రధాని మోదీతో చర్చలు జరపనున్నారు. చర్చలు ముగిసిన అనంతరం జేడీ వాన్స్-ఉష దంపతులకు మోదీ విందు ఇవ్వనున్నారు. వాన్స్ దంపతులు ఎల్లుండి (ఏప్రిల్ 22) జైపూర్ లోని పలు చారిత్రక ప్రదేశాలను సందర్శించనున్నారు. ఈ నెల 23న ప్రఖ్యాత తాజ్ మహల్ ను సందర్శించనున్నారు.

## చంద్రబాబు గురించి ఈ విషయం ఒకరిద్దరికే తెలుసు

- మొదటి పేజీ తరువాయి

ఆర్థికంగా అండగా నిలిచారని, వారి ఫీజులు చెల్లించి ఆదుకున్నారని పెమ్మసాని పేర్కొన్నారు. అయితే, ఈ సహాయం గురించి చాలామందికి తెలియదని, ఒకరిద్దరికి మాత్రమే తెలుసని అన్నారు. చంద్రబాబు జన్మదినం సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలుపుతూ పెమ్మసాని ఈ విషయాలు వెల్లడించారు..ఈ సందర్భంగా పెమ్మసాని మాట్లాడుతూ... చంద్రబాబు కేవలం రాజకీయ నాయకుడే కాదని, ఎందరో విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేసిన మార్గదర్శి అని కొనియాడారు. ముఖ్యంగా అమెరికాలో చదువుకోవాలనే ఆశతో వచ్చి, ఎవరైనా ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్టు తెలిస్తే చంద్రబాబు వెంటనే స్పందించేవారని తెలిపారు. అనేక మంది విద్యార్థులకు సకాలంలో ఫీజులు చెల్లించి వారి చదువులకు ఆటంకం కలగకుండా చూశారని వివరించారు. ఇది ఆయన సేవా దృక్పథానికి, విద్యార్థుల పట్ల ఉన్న ప్రేమకు నిదర్శనమని అన్నారు. అంతేకాకుండా, చంద్రబాబును 'నిలువెత్తు నిఘంటువు' గా అభివర్ణించిన పెమ్మసాని, ఆయన నుంచి తాను ఎన్నో విషయాలు నేర్చుకున్నానని, ముఖ్యంగా అమెరికాలో స్థిరపడే సమయంలో ఆ స్ఫూర్తి ఎంతగానో ఉపయోగపడిందని తెలిపారు. అమరావతి వంటి బృహత్తర ప్రాజెక్టును చేపట్టాలనే సంకల్పం, శ్రమదానం, జన్మభూమి వంటి కార్యక్రమాల ద్వారా ప్రజల్లో చైతన్యం తీసుకురావడం వంటివి ఆయన దార్శనికతకు నిదర్శనాలని కొనియాడారు. ఔటర్ రింగ్ రోడ్డు వెడల్పు విషయంలో చంద్రబాబు దూరదృష్టిని పెమ్మసాని ప్రత్యేకంగా ప్రస్తావించారు. కేంద్రం 70 మీటర్ల వెడల్పుకు అనుమతిస్తే, భవిష్యత్ అవసరాల దృష్ట్యా దాన్ని 140 మీటర్లకు పెంచాలని చంద్రబాబు పట్టుబట్టారని, ఇందుకోసం కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తో అర్ధరాత్రి ఒంటిగంటకు సమావేశమై ఒప్పించారని గుర్తు చేసుకున్నారు.
ఇలాంటి ముందుచూపు, పట్టుదల తనను ఎంతగానో ప్రభావితం చేశాయని పెమ్మసాని
చంద్రశేఖర్ పేర్కొన్నారు. చంద్రబాబు జన్మదినం సందర్భంగా ఆయన ప్రసంగాలతో కూడిన పుస్తకం ఆవిష్కరణ కార్యక్రమం ఇవాళ ఏపీ అసెంబ్లీ హాల్ లో జరిగింది. ఈ కార్యక్రమానికి కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ కూడా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మాట్లాడుతూనే పైవ్యాఖ్యలు చేశారు.

## నకిలీ డాక్టర్ తో కాస్మొటిక్ సర్జరీ... అమెరికా మహిళ మృతి

- **న్యూయార్క్‌లో అక్రమ కాస్మెటిక్ సర్జరీతో మహిళ మృతి**
- **మహిళకు ఇద్దరు పిల్లలు**
- **లైసెన్స్ లేని వ్యక్తి ఫెలిపే హెూయోస్ సర్జరీ చేసిన వైనం**
- **లిడోకైన్ అధిక మోతాదు వల్లే మహిళ మరణించినట్టు ప్రాథమిక నిర్ధారణ**
- **పరారీకి యత్నించిన నిందితుడు ఎయిర్‌పోర్ట్‌లో అరెస్ట్.**

అమెరికాలోని న్యూయార్క్‌లో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. లైసెన్స్ లేని ఓ వ్యక్తి చేసిన కాస్మెటిక్ సర్జరీ వికటించడంతో ఇద్దరు పిల్లల తల్లి ప్రాణాలు కోల్పోయింది. ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. వివరాల్లోకి వెళితే, కొలంబియాకు చెందిన 31 ఏళ్ల మరియా పెనలోజా కబ్రేరా, మార్చి 28న క్వీన్స్‌లోని ఓ ఇంట్లో బట్ లిఫ్ట్ ఇంప్లాంట్ తొలగింపు కోసం శస్త్రచికిత్స చేయించుకున్నారు. అయితే, ఈ సర్జరీని నిర్వహించిన 38 ఏళ్ల ఫెలిపే హెూయోస్-ఫొరోండాకు వైద్యుడిగా ప్రాక్టీస్ చేయడానికి ఎలాంటి అనుమతి లేదని అధికారులు తెలిపారు. సర్జరీ సమయంలో ఫెలిపే, మరియాకు సిరంజి ద్వారా లిడోకైన్ అనే మందును ఇచ్చాడు. కొద్దిసేపటికే ఆమె గుండె పనిచేయడం ఆగిపోయింది. వెంటనే మరియాను హుటాహుటిన స్థానిక ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు సుమారు రెండున్నర గంటల పాటు ఆమెను బతికించడానికి తీవ్రంగా ప్రయత్నించారు. అయినప్పటికీ, ఆమె మెదడు పనిచేయడం పూర్తిగా నిలిచిపోయిందని (బ్రెయిన్ డెడ్) వైద్యులు నిర్ధారించారు. ఏప్రిల్ 11వ తేదీన కుటుంబ సభ్యుల అంగీకారంతో ఆమెకు అమర్చిన లైఫ్ సపోర్ట్ సిస్టమ్‌ను తొలగించడంతో మరియా మరణించినట్లు అధికారులు ధృవీకరించారు. "ఒక స్నేహితురాలు అతని దగ్గర సర్జరీ చేయించుకుని అంతా బాగానే ఉందని చెప్పడంతోనే మరియా అక్కడికి వెళ్లింది. చివరికి ఇలా జరుగుతుందని మేమెవరూ ఊహించలేదు" అని మరియా సోదరి లిన్నీ పెనలోజా కబ్రేరా కన్నీటిపర్యంతమయ్యారు. మరోవైపు, ఘటన జరిగిన మార్చి 28వ తేదీనే నిందితుడు ఫెలిపే హెూయోస్-ఫొరోండా దేశం విడిచి కొలంబియా పారిపోయేందుకు ప్రయత్నించాడు. అయితే, జాన్ ఎఫ్ కెన్నడీ అంతర్జాతీయ విమానాశ్రయంలో అతడిని అధికారులు అదుపులోకి తీసుకున్నారు. అతని కారు లైసెన్స్ ప్లేట్ నంబర్ ఆధారంగా పోలీసులు అతన్ని గుర్తించి పట్టుకున్నారు. ప్రస్తుతం అతనిపై సెకండ్-డిగ్రీ దాడి, అనుమతి లేకుండా వృత్తిని నిర్వహించడం వంటి అభియోగాలను నమోదు చేశారు. కేసులో పరిస్థితులు మారినందున, అభియోగాలను పునఃపరిశీలిస్తామని క్వీన్స్ డిస్ట్రిక్ట్ అటార్నీ కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది.
ప్రాసిక్యూటర్ల ప్రాథమిక అంచనా ప్రకారం, లిడోకైన్‌ను అధిక మోతాదులో లేదా తప్పుగా ఇవ్వడం వల్లే మరియా మరణించి ఉండవచ్చు. లిడోకైన్ సాధారణంగా సురక్షితమైన మందే అయినా, సరైన పద్ధతిలో, వైద్యుల పర్యవేక్షణలో వాడాలి. మోతాదు మించినా లేదా తప్పుగా ఇంజెక్ట్ చేసినా ప్రాణాంతకం కాగలదు. నిందితుడు హెూయోస్-ఫొరోండా క్వీన్స్‌లోని తన ఇంట్లోనే అక్రమంగా లిపోసక్షన్ వంటి కాస్మెటిక్ సర్జరీలు చేసేవాడని, టిక్‌టాక్ వంటి సామాజిక మాధ్యమాల ద్వారా బొటాక్స్ వంటి చికిత్సల గురించి ప్రచారం చేసుకునేవాడని తెలిసింది.

# తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం ఆధ్వర్యంలో వాల్ పోస్టర్ ఆవిష్కరణ.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ), ఏప్రిల్ 20, సింగరేణిలో ప్రైవేటీకరణను ఆపాలని ఏప్రిల్ 22 నుండి 25 వరకు మైన్ నుండి జివిఎమ్ ఆఫీస్ వరకు పలు డిమాండ్లతో మెమోరాండం ఇచ్చే కార్యక్రమం వాల్ పోస్టర్ ను రాష్ట్ర చీఫ్ జనరల్ సెక్రెటరీ కాపుకృష్ణ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు.

ఈ పోస్టర్లో ప్రధానమైన డిమాండ్లు సింగరేణికి నూతన గనులు కేటాయించాలి. అండర్ గ్రౌండ్ గనులు, ఓపెన్ కాస్టులలో ప్రైవేటీకరణ ను పూర్తిగా నిలిపివేయాలి. రామగుండం రీజియన్లో కార్మికులకు స్వచ్ఛమైన మంచినీరును సరఫరా చేయాలి. కార్మికులు, కుటుంబ సభ్యులను సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్కు పంపే రెఫరల్ విధానాన్ని సమీక్షించి మెరుగైన విధానాన్ని అమలు చేయాలి. గనులను వేలం వేసే ప్రక్రియను నిలిపివేయాలి. సింగరేణిని కాపాడుకునే విధంగా యాజమాన్యం చర్యలు చేపట్టాలి. బెల్లంపెల్లి ఏరియాలోని మాదారంలో మంచినీటి ఎద్దడి నివారణకై తక్షణ చర్యలు చేపట్టాలి అని తెలిపారు.

ఈ కార్యక్రమంలో కార్పొరేట్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ తుమ్మ శ్రీనివాస్ కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ గడప రాజయ్య జాయింట్ సెక్రటరీ వసికర్ల కిరణ్, సెంటర్ కమిటీ మెంబర్ కాగితపు విజయ్ కుమార్, శనిగరపు శంకర్, ప్రసాద్,కంచర్ల శ్రీనివాస్, బ్రాంచ్ సెక్రెటరీలు వర్మ, అశోక్,ఫిట్ సెక్రటరీలు సూరజ్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఈస్టర్ వేడుకలు సీయోను ప్రార్థన మందిరం పోలంపల్లిలో



ఏప్రిల్ 20 (సీ కే న్యూస్) చేగుంట :చేగుంట మండలం పోలంపల్లి గ్రామంలో ఆదివారం నాడు పోలంపల్లి సీయోను ప్రార్థన మందిరంలో ఈస్టర్ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి దైవజనులు పాస్టర్ రాజశేఖర్, మాట్లాడుతూ ఈస్టర్ పండుగ యొక్క ఉద్దేశాన్ని ప్రజలకు లోతుగా వివరించడం జరిగింది ఈస్టర్ అనగా యేసు క్రీస్తు ప్రభువు 2000 సంవత్సరాలకు పూర్వం ఆయన ఈ లోకంలో పరిశుద్ధుడిగా జన్మించి పరిశుద్ధుడిగా జీవించి,లోక మానవులందరి కొరకు,శుక్రవారం సిలువ వేయబడి,తిరిగి ఆదివారం రోజున పునరుత్థానుడై మరణమును జయించి తిరిగి లేచడు. ఆయన యందు విశ్వాసముంచు ప్రతి వారు ఆయన ఎలాగునైతే మరణాన్ని జయించి తిరిగి లేచాడో ఆయనను నమ్మిన వారందరూ కూడా ఆయన రాకడలో అలాగుననే సజీవులుగా లేపబడతారని, అందులో ఉన్న ఆత్మీయ సత్యాన్ని దైవజనులు బోధించారు. ఈ కార్యక్రమంలో, సంఘ సేవకురాలు, బ్లేస్సి సీయోను ప్రార్థన మందిరం, సంఘ పెద్ద, బోయాజ్, పీటర్, లాజర్, ఇస్సాకు, జోసెఫ్, యాకోబు, ఆకుల, నరేష్, పౌలు, నెహెమ్యా, బన్నీ, విష్ణు, తేజ, విన్ను, అభి, జాయ్, నిస్సి, రుధిర్, యూదా, సంఘ సభ్యులు, స్త్రీలు, పాల్గొన్నారు,

# మనసున్న మారాజు నిరుపేద కుటుంబానికి పట్టు వస్త్రాలు కానుక.



సికే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఏప్రిల్ 20. ఈరోజు లింగరాజుపల్లి వాస్తవ్యులు సిలివేరు లలిత బిక్షపతి గార్ల కుమార్తె స్వప్న వివాహములో నూతన వధూవరులకు పెళ్లి కానుకగా పట్టువస్త్రాలు అందజేసిన బోడిగే లింగస్వామి ఇట్టి కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బొడ్డుపల్లి ఉమాకృష్ణ బొడ్డుపల్లి వెంకటేశం రామ్మూర్తి రాజు వెంకటేశం లింగస్వామి కిరణ్ దేవేందర్ నరసింహ తదితరులు పాల్గొనడం జరిగింది.

# సిపిఐ మాజీ ఎంపీ, గని కార్మిక నేత టిబి విఠల్ రావు తనయుడు రాకేష్ మృతి.

- ఘన నివాళులర్పించిన సిపిఐ శ్రేణులు.
- కొత్తగూడెం నుంచి మృతదేహాన్ని హైద్రాబాద్కు తరలింపు.
- విఠల్ రావు కుటుంబానికి అండగా ఉంటాం.
- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 20, కొత్తగూడెం : సిపిఐ ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ మాజీ అధ్యక్షులు, తొలితరం కమ్యూనిస్టు, దివంగత నేత టి బి విఠల్ రావు తనయుడు, కొత్తగూడెం పట్టణం రైటర్ బస్తీకి చెందిన టిబి రాకేష్ (60) అనారోగ్యంతో శనివారం అర్ధరాత్రి అనారోగ్యంతో మృతి చెందారు. తన ఇద్దరు చెల్లెలు ప్రతిమ, అరుణతో మృతుడు రాకేష్ రైటర్ బస్తీలో నివాసముంటున్నాడు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న రాకేష్ శనివారం అర్ధరాత్రి మృతి చెందారు. రాకేష్ మృతదేహం వద్ద నివాళులర్పించిన అనంతరం కుటుంబ సభ్యుల సూచన మేరకు హైదరాబాద్లోని చిలకలగూడలో ఉంటున్న విఠల్ రావు రెండో కుమారుడు గణేష్ గృహానికి రాకేష్ మృత దేహాన్ని అంత్యక్రియలు జరిపేందుకు తరలించారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సిపిఐ కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, వర్కర్స్ యూనియన్ నాయకులు దమ్మాలపాటి శేషయ్య, వంగ వెంకట్, జి వీరాస్వామి తదితరులు రాకేష్ మృతిపట్ల సంతాపాన్ని, కుటుంబ సభ్యులకు సానుభూతి ప్రకటించారు. ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండి యూసుఫ్, ఏఐటీయూసీ రాష్ట్ర నాయకులు కె స్వామి, వి మహేందర్, అయ్యాలం, ఆర్ శేఖర్ , ఇన్సాఫ్ భద్రాద్రి జిల్లా నాయకులు ఎస్ కె ముక్తియార్ తదితరులు మృతదేహంపై పార్టీ జెండాని, పూలమాలను ఉంచి ఘన నివాళు లర్పించారు, అనంతరం జరిగిన అంతిమ యాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ పార్లమెంటు సభ్యునిగా, ఏఐటీయూసీ నేతగా ప్రజలకు, కార్మికవర్గానికి విఠల్ రావు యెనలేని సేవలు అందించారని, పార్లమెంటు సభ్యునిగా బొగ్గుగని కార్మికులకు బోనస్ (పిఎల్ఆర్) చట్టాన్ని విఠల్ రావు సాధించిపెట్టారని తెలిపారు. యూనియన్కు, పార్టీకి సేవలందించిన విఠల్ రావు కుటుంబానికి సిపిఐ అండగా ఉంటుందని, వారికి ఏ కష్టమొచ్చినా ఆదుకుంటామని స్పష్టం చేశారు.



# శ్రీ లలితాత్రిపురసుందరీ దేవి అమ్మవారి సంకల్ప దీక్ష తీసుకున్న పెబ్బేరు స్వాములు...



ఈ నెల 30వ తేదీన అమ్మవారి విగ్రహ ప్రాణప్రతిష్ట మహోత్సవం...

పీఠాధిశులకు ఆహ్వాన పత్రికను అందజేసిన పెబ్బేరు అయ్యప్ప స్వామి సభ్యులు

పెబ్బేరు ఏప్రిల్20 (సి కే న్యూస్)వనపర్తి జిల్లా పెబ్బేరు మున్సిపల్ కేంద్రంలోని శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయం గర్భగుడి కింది భాగాన శ్రీ లలితా త్రిపుర సుందరి దేవి అమ్మవారిని ప్రతిష్ఠించాలనే సంకల్పంతో గత ఆరు నెలలుగా అయ్యప్ప దీక్ష కాలం పూర్తియిన అనంతరం నిత్యం భక్తుల విరాళాలతో వివిధ కార్యక్రమాలు నడుస్తూ ఉన్నాయి. అందులో భాగంగానే శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవి అమ్మవారిని ప్రతిష్ఠించుటకు 11మంది భక్తులు, 11 రోజులపాటు సంకల్ప దీక్షను శ్రీశ్రీశ్రీ అంబాత్రయ క్షేత్ర వ్యవస్థాపకులు డాక్టర్ శ్రీశ్రీశ్రీ ఆదిత్యపరాశ్రీ గురువుచే మాల ధారణ వేయించుకొని దీక్ష ప్రారంభించారు. దీక్ష నియమ నిబంధనలు తెలియజేసి, అమ్మవారి మంత్రాలను ఉదయం, సాయంత్రం పూజలు చేయాలని "ఆదిత్య పరాశ్రీ" గురువు గారు సూచించారు.అలాగే యంత్ర ప్రతిష్ట, విగ్రహ ప్రతిష్ట, నవగ్రహాల ప్రతిష్ట, కమ్యూనిటీ హాల్ ప్రారంభోత్సవానికి ఆహ్వాన పత్రికలు అందజేయడం జరిగిందని ఆలయ కమిటీ సభ్యులు తెలియజేశారు, అలాగే కర్ణాటక "సిద్ధిలింగ" పీఠాధితులకు వారి సంస్థానంలో ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షులు గోపాలకృష్ణ గురుస్వామి, పెబ్బేరు అయ్యప్ప స్వామి ఆలయ గౌరవ అధ్యక్షులు వీరాచారి, ప్రధాన కార్యదర్శి వడ్డే ఈశ్వర్, ఆలయాల అర్చకులు గోవర్ధన చారి, వెల్డింగ్.శ్రీనువాసులు, ప్రదీప్,రాజు,శాంతన్న,బాలవర్ధన్,స్వామి,అనిల్,వినోద్,సాయి, శివ తదితరులు పాల్గొన్నారు.

# సోమవారం జరగనున్న ప్రజావాణి రద్దు.

జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.




సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 20, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రూపొందించిన భూభారతి చట్టం అమలులో భాగంగా జిల్లా వ్యాప్తంగా భూభారతి అవగాహన సదస్సులు నిర్వహించుటలో జిల్లా యంత్రాంగం మరియు అధికారులు నిమగ్నమై ఉన్నందున సోమవారం 21-04-2025 ప్రజావాణి రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు. కావున ప్రజలందరూ గమనించి దరఖాస్తులు ఇవ్వడానికి ఐ డి ఓ సి కార్యాలయానికి రావద్దని సూచించారు.


# భద్రాచలం లైన్స్ క్లబ్ అధ్యక్షురాలుగా ఎన్నికైన కమలా రాజశేఖర్ కి శుభాకాంక్షలు.

తెలియజేసిన ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 20,20 25-2026 సంవత్సరానికి భద్రాచలం లైన్స్ క్లబ్ కు తొలి మహిళ అధ్యక్షురాలుగా ఎన్నికైన శ్రీమతి పిన్నింటి కమల రాజశేఖర్ కు శుభాకాంక్షలు తెలియజేసిన ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ భద్రాచలం డివిజన్ నాయకులు. ముందుగా కమలా రాజశేఖర్ దంపతులకు పూలదండలను మార్పించి దుస్సాలువులతో అధ్యక్షులు బందు వెంకటేశ్వరరావు ప్రధాన కార్యదర్శి కె ఎస్ ఎల్ వి ప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.

అధ్యక్షులు బందు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కమల రాజశేఖర్ భద్రాచలం పట్టణంలో గల శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయం, శివానంద ఆశ్రమంలో మరియు చిన్న జీయర్ స్వామి ఆశీస్సులతో అనేక ఆధ్యాత్మిక కార్యక్రమాలలో విరివిగా పాల్గొంటున్న కమల రాజా శేఖర్ కి తొలి మహిళా అధ్యక్షురాలుగా ఎన్నిక కావడం చాలా సంతోషించదగ్గ విషయం అన్నారు, వారు అనేక స్వచ్ఛంద సంస్థలలో పని చేస్తూ ఈరోజు లైన్స్ అధ్యక్షురాలుగా ఎన్నిక కావడం చాలా ఆనందదాయకమని వారికి ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ భద్రాచలం డివిజన్ కమిటీ పక్షాన ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో అధ్యక్షులు బందు వెంకటేశ్వర రావు, ప్రధాన కార్యదర్శి కె ఎస్ ఎల్ వి ప్రసాద్ ,కోశాధికారి డి కృష్ణమూర్తి ,ఉపాధ్యక్షులు సుబ్బయ్య చౌదరి, సంఘం సలహాదారు శ్రీ మాదిరెడ్డి రామ్మోహనరావు, ఉపాధ్యక్షులు ఎస్ రాజబాబు, నాయకులు విష్ణు మొలకల సుబ్రహ్మణ్యం, దీకొండ వెంకటేశ్వర్లు, ఐలయ్య, తదితరులు పాల్గొన్నారు.



# ధర్మసాగర్ లో ఈస్టర్ పర్వదిన వేడుకలు



సీకే న్యూస్ ఏప్రిల్ 20 హన్మకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్:స్థానిక ధర్మసాగర్ రోమన్ క్యాథలిక్ విచారణ ఎవరండీ ఫాదర్ కోరం జోసెఫ్ ఆధ్వర్యంలో ఈస్టర్ పర్వదినాన్ని ఏర్పాటు చేశారు.

ఈ పర్వదినానికి ముఖ్యఅతిథిగా రెవరెండ్ ఫాదర్ ఏ ధర్మరాజు ముఖ్య అతిథిగా విచ్చేసినారు.

స్థానిక ధర్మసాగర్ క్రైస్తవ భక్తులతో పూజలో పాల్గొని ఏ ధర్మరాజు మాట్లాడుతూ యేసు క్రీస్తు మానవాళి మనుగడ కోసం, ఈ లోకంలో జన్మించాడని 40 రోజులు శ్రమలు అనుభవించి, మూడవ నాడు మృత్యుంజయుడై తిరిగి లేచి, మానవుల అందరికీ మంచి చేసే విధంగా ముందుకు అడుగు వేశాడని, ఆ అడుగులో ప్రతి క్రైస్తవ భక్తుడు నడవాలని తెలియజేస్తూ, యేసు క్రీస్తు ప్రేమ, జాలి, కరుణ, దయతో ప్రతి ఒక్కరు ఉండాలి మనలా మనం ప్రేమించుకున్నట్లు ఇతరులను ప్రేమించాలి, సిలువ మీద మరణం పొందే సమయములో తన ప్రక్కనటువంటి వ్యక్తి కూడా మిమ్మల్ని మీరు బ్రతికించుకుంటూ మమ్మల్ని బ్రతికించు అని ఆ దేవాతి దేవుణ్ణి పేర్కొన్నారు. యేసు క్రీస్తు తండ్రి తో ఏసుప్రభు మాట్లాడుతూ నన్ను ఇలా చేస్తున్నటువంటి వారు తెలియక చేస్తున్నటువంటి కార్యమని వారిని ద్వేషించకూడదని , తెలియపరచినాడని, యోహాను 20వ అధ్యాయము 1వ వచనం నుండి 10వ వచనం వరకు అందులో ఉన్నటువంటి సారాంశమును అంతా యేసు చెప్పిన వాగ్దానములు తెలియపరిచినారు. అటువంటి సందేశమును అంతయు తరలి వచ్చినటువంటి క్రైస్తవ భక్తులందరికీ ఏసుక్రీస్తు విందు అప్పమును పంచి ఇచ్చినారు.

ఈ కార్యక్రమంలో రోమన్ క్యాథలిక్ సంఘ పెద్దలు , గాయక బృందం, ఆర్కెస్ట్రా, పిల్లలు ,పెద్దలు, యువతీ యువకులు, వివిధ గ్రామాల నుండి తరలి వచ్చిన క్రైస్తవ భక్తి సోదరిమణులు పాల్గొన్నారు.

# నిరంతరం మండల ప్రజల సంక్షేమ నా ద్వేయం, సండ్రుగు శ్రీకాంత్



ఏప్రిల్ 20 ( సీ కే న్యూస్) చేగుంట చేగుంట మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు సండ్రుగు శ్రీకాంత్, మాట్లాడుతూ చేగుంట మండల ప్రజల సంక్షేమమే నా ధ్యేయం అంటూ పేద నిరుపేద కుటుంబాలకు చేదోడు వాదోడుగా ఉంటను అన్న అంటే నేనున్నా అంటూ నావంతు సహకారం ఎపుడు మీరు కోరినవారికి నా సహాయం, నావంతుగా నిరంతరం మి కొరకు సాయ సహకారాలు అందిస్తూ, ప్రజలతో మమేకమై సేవలో ముందుకు వెళ్తా అని వారు అన్నారు, చేగుంట మండల ప్రజలు మాట్లాడుతూ, సండ్రుగు శ్రీకాంత్ అనే వక్తి ఇలాంటి సేవలు చేయడం సంతోషం, సేవా చేసే వారిని మనము నాయకుడిగా చూడాలి,అన్నారు వారికి ఇంత గొప్ప మనసు దేవుడు ఇచ్చినందుకు వారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్న, వారికి దేవుడు మరెన్నో ఇంకా పెద నిరుపేదల కుటుంబాలకు ముందు ముందు సేవలు చేసే విధంగా దేవుడు వారిని ఆశీర్వదించాలని,వారు అన్నారు, ఇట్లు చేగుంట మండల ప్రజలు మరియు, వివిధ గ్రామాల ప్రజలు కోరారు,

# గాంధీనగర్ లో బాబాసాహెబ్ విగ్రహ ప్రతిష్టాపన కొరకు కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు..

● నేటికీ ఐదవ రోజు కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు...



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 20,**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం సారపాక పంచాయతీ పరిధిలోగల గాంధీనగర్ ప్రధాన కూడలిలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపన కొరకు కమిటీ కన్వీనర్ ఇరుగు ఈశ్వరరావు మరియు ప్రధాన కార్యదర్శి ఇస్రం శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నేటికీ ఐదవ రోజు కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు.
సారపాక గాంధీనగర్ ప్రధాన కూడలిలో ప్రభుత్వ భూమిలో గత 20 ఏళ్లుగా ఎమ్మార్పీఎస్ మరియు దళిత సంఘాల ఆధ్వర్యంలో బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలు నిర్వహిస్తున్నారు.
ఈ సంవత్సరం 2025 ఏప్రిల్ నెలలో బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా విగ్రహ ప్రతిష్టాపన చేసేందుకు ఏర్పాట్లు చేయగా కొందరు ప్రైవేటు వ్యక్తులు బహుజన సంఘాలకు, దళిత సంఘాలకు వ్యతిరేకంగా బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపన జరగకుండా మహిళలను అడ్డుపెట్టుకొని అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపన కొరకు నిర్ణయించిన ప్రభుత్వ స్థలంలో వ్యాపారం కొరకు కొందరు గిరిజనేతరులు గిరిజనుల ముసుగులో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించి వ్యాపారం నిర్వహించేందుకు బాబాసాహెబ్ విగ్రహ ప్రతిష్టాపనను కుట్రపూరితంగా అడ్డుకుంటున్నారు .
విగ్రహ ప్రతిష్టాపన జరిగితే తమ వ్యాపారం కొరకు నిర్మించే షాపింగ్ కాంప్లెక్సులకు అడ్డు ఏర్పడుతుందని విగ్రహ ప్రతిష్టాపన జరగకుండా శతవిధాల ప్రయత్నిస్తూ విగ్రహ ప్రతిష్టాపన కమిటీని సైతం భయభ్రాంతులకు గురి చేస్తూ వారిపై దాడులు చేస్తూ తరిమికొట్టేందుకు ప్రయత్నిస్తున్నారు.
ఈ సమస్యను మండల ప్రభుత్వ అధికారులు దృష్టికి అనేకమార్లు తీసుకెళ్లి సమస్యను పరిష్కరించమని వేడుకున్నను నిమ్మకు నిరెత్తినట్లు వ్యవహరించడం గమనించదగ్గ విషయం.
ఇకనైనా ప్రభుత్వాధికారుల లో చలనం వచ్చి ప్రభుత్వ భూమిలో ఎంతోకాలంగా బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపన కొరకు నిర్ణయించబడిన స్థలాన్ని చొరవ తీసుకొని విగ్రహ ప్రతిష్టాపన కొరకు ప్రభుత్వ భూమిని కేటాయించ వలసిందిగా ఐదవరోజు రిలే నిరాహార దీక్షలో మహిళలు పెద్దలు కమిటీ సభ్యులు పత్రికా ముఖంగా అభ్యర్థించారు.
ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహిళలు, పెద్దలు, కమిటీ సభ్యులు ఇరుగు ఈశ్వరరావు, ఇస్రం శ్రీనివాసరావు, కొట్టే అనిల్ , గాడిద మోహన్ రావు, వేల్పుల వెంకటేశ్వర్లు,ఆదూరి నరసింహారావు, గాడిద రాఘవులు,కాకటి కొండయ్య , చేపూరి ఈశ్వర్, కువ్వారపు నరసింహారావు,గంట సాయికుమార్, సూదిపాక ఈశ్వరమ్మ, ఇస్రం సుశీల, గాడిద స్వరూప రాణి, అనూష ,ప్రత్యూష, మేనక ,భారతి ,తోకల జ్యోతి, అచ్చమ్మ, గంట నాగమణి, తేలూరి వరలక్ష్మి, మోదుగు సుజాత,వల్లెపోగు నాగమణి, గాడిద వెంకట రమణ ,రత్తమ్మ తదితరులు పాల్గొన్నారు...

## శ్రీ సీతారామచంద్రస్వామి వారి విగ్రహ పునః ప్రతిష్ఠా మహోత్సవ కార్యక్రమం.

పాల్గొన్న టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు, సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 20,**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, లక్ష్మీదేవిపల్లి మండలం, రేగళ్ళ గ్రామంలో వేంచేసియున్న శ్రీ సీతా రామాంజనేయ స్వామి వారి దేవాలయంలో శ్రీ సీతారామచంద్ర, లక్ష్మణ సహిత శ్రీ రామలింగేశ్వర స్వామి వార్ల విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా పాల్గొన్నారు. ఆలయ అర్చక సిబ్బంది వారికి సంప్రదాయ బద్దంగా ఆహ్వానం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి తీర్థప్రసాదాలు అందించారు. ఈ సందర్భంగా నాగా సీతారాములు మాట్లాడుతు రాముల వారి కృపతో రేగళ్ల ప్రాంతం సస్యశ్యామలం కావాలని, అందరూ సుఖ సంతోషాల తో,ఆయురారోగ్యాలతో,అష్టఐశ్వర్యాలతో తులనాడాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం నిర్వాహక కమిటీ ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు.

## కొత్తపేట గ్రామంలో పాలాది శ్రీనివాస్ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం




**సి కే న్యూస్ షాద్ నగర్:ఏప్రిల్ 20 :**కేశంపేట మండల కొత్తపేట గ్రామంలో పాలాది శ్రీనివాస్ చలివేంద్రాన్ని ప్రజలకు ప్రయాణికులకు అనుగుణంగా ఉండేందుకు బస్టాండ్ ఆవరణలో ఏర్పాటు చేశారు. ఎండలు విపరీతంగా మండుతున్నందున ప్రజలందరూ తగినంత నీరు తీసుకుని ఆరోగ్యాన్ని కాపాడుకోవాల్సిందిగా సూచించారు.
ఈ కార్యక్రమంలో తట్టేపల్లి నరసింహ, పులి శ్రీకాంత్, పారసాని సాయి తదితరులు పాల్గొన్నారు.

## విరశైవ జంగమ స్మశాన వాటిక స్థలం అన్యాక్రాంతం



● న్యాయం చేయాలంటున్నా విరశైవ జంగమ సంఘమ్
● జిల్లేడు చౌదర్ గూడ లో వెలుగు చూసిన వైనం

**సి కే న్యూస్ షాద్ నగర్:ఏప్రిల్ 20:**రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం జిల్లేడు చౌదర్ గూడ మండలం తుంపల్లి గ్రామపంచాయతీ శివారులో గల సర్వే నెంబర్ 161 లో 35 గుంటలు సుమారు 200 ఏండ్ల క్రితం నుండి విరశైవ జంగమ సమాధుల కొరకు కేటాయించారు. అట్టి భూమిని జంగమ సంఘమ్ వారు సమాధుల కొరకు వినయోగించుకుంటున్నారు. ఈ సందర్భంగా కొన్ని రోజుల క్రితం విరశైవ జంగమ సంఘమ్ కు చెందిన శివపూజ శాంత లింగం, శివాపూజ ప్రభాకర్, మఠం రాజశేఖర్ సదరు భూమిని సర్వే చేయిస్తే అక్కడ 20 గుంటలు భూమి మాత్రమే మిగిలి ఉంది. మిగతా భూమి ఎక్కడ పోయింది అని వారు స్థానిక తహసీల్దార్ కార్యాలయం కు వెళ్లి ఇట్టి భూమి సర్వే నెంబర్ 161 లో ఉండాల్సిన 35 గుంటలు బదులు 20 గుంటలే మిగిలి ఉందని దానిని మళ్ళీ సర్వే చేయించి మా పూర్వికుల నుండి ఉన్న 35 గుంటలు మాకు ఇప్పించి న్యాయం చేయాలనీ దరఖాస్తు పెట్టుకున్నారు. దరఖాస్తు పెట్టి 2 నెలలు కావస్తున్న ఇప్పటివరకు స్థానిక అధికారుల నుండి ఎలాంటి స్పందన లేదని వారు వాపోయారు. అధికారులు వెంటనే స్పందించి ఇట్టి భూమిని టీ పాన్ ప్రకారం సర్వే చేయించి మాకు సత్వరమే న్యాయం చేయాలంటు వారు కోరుతున్నారు.

## ఖమ్మంలో ఎంగేజ్మెంట్ కార్యక్రమానికి హాజరైన తల్లాడ మాజీ ఎంపీపీ ...

**తల్లాడ ఏప్రిల్ 20, సీకే న్యూస్ ప్రతినిధి విజయ్..**తల్లాడ మండలం అన్నారుగూడెం గ్రామానికి చెందిన యలమంచి వెంకటేశ్వర్లు-విజయలక్ష్మి దంపతుల కుమారుడు చిరంజీవి యలమంచి శివకృష్ణ వివాహ నిశ్చితార్థ వేడుక వధువు తేజస్వితో ఖమ్మం కొత్తగూడెం రోడ్డులో గల శ్రీ లక్ష్మి చంద్ర ఏసి గార్డెన్స్ నందు ఆదివారం ఉదయం వైభవంగా జరిగింది.
ఈ కార్యక్రమానికి తల్లాడ మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు హాజరై కాబోవు నూతన వధూవరులను అక్షింతలు వేసి దీవించారు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలినీ ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు..
ఈ కార్యక్రమంలో ఆయన వెంట బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు మారెళ్ళ దేవేందర్,ఆ పార్టీ



యువజన నాయకులు పేరసాని నరసింహారావు, నాయకులు తుమ్మలపల్లి వెంకటేశ్వరరావు,లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు..

## ఘనంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు



**తల్లాడ ఏప్రిల్ 20 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్:**తల్లాడ మండల కేంద్రంలో,తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు 75వ జన్మదిన సందర్భంగా , తల్లాడ మండలం కేంద్రంలో, తెలుగుదేశం పార్టీ
కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేసి నిర్వహించారు ఈ కార్యక్రమానికి, తెలుగుదేశం పార్టీ నాయకులు కూచిపూడి వెంకటేశ్వరరావు రావూరి రవి ప్రసాద్ సరికొండ శ్రీనివాసరాజు మొక్క కృష్ణార్జు రావు నారపోగు ప్రసాద్ బాబు, తల్లాడ మండలం, సురేష్, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అభిమానులు, , ఎన్టీఆర్ అభిమానులు చంద్రబాబు అభిమానులు
తెలుగుదేశం పార్టీ తెలంగాణలో రాబోయే రోజుల్లో తెలుగుదేశం పార్టీకి మంచి భవిష్యత్తు ఉందని మే 15 కల్లా అన్ని కమిటీలు పూర్తి చేస్తామని మండల శాఖ తెలియజేశారు ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు

## గ్రేడ్ -2 కమిషనర్ గా పదోన్నతి పొందిన నాగారం మున్సిపల్ కమిషనర్ భాస్కర్ రెడ్డి

ఘనంగా సన్మానించిన మున్సిపల్ సిబ్బంది

**సి కె న్యూస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ రంజిత్ :**మేడ్చల్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నాగారం మున్సిపల్ కమిషనర్ గా పనిచేస్తున్న ఎస్.భాస్కర్ రెడ్డి గారికి మున్సిపల్ కమిషనర్ గ్రేడ్ -3 నుండి గ్రేడ్-2 మున్సిపల్ కమిషనర్ గా పదోన్నతి కల్పిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.ఈ సందర్భంగా మున్సిపల్ సిబ్బంది కమిషనర్ భాస్కర్ రెడ్డి గారిని శుభాకాంక్షలు తెలియజేస్తూ శాలువలతో బొకేలతో సత్కరించారు ఈ సందర్భంగా కమిషనర్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ నగరం మున్సిపాలిటీ అభివృద్ధి కొరకు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని నాగారం మున్సిపాలిటీ



పరిధిలో నివసించే ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్న తనను సంప్రదించాల్సిందిగా ఈ సందర్భంగా తెలియజేశారు

## ఇందిరమ్మ లబ్ధిదారుల ఇల్లు నిర్మాణ పనులు పరిశీలించిన పినపాక ఎమ్మెల్యే పాయం.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 20,**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం తుమ్మలచెరువు గ్రామం కోరం వరి వీధి లో ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు పాయం లక్ష్మి, కోరం పొట్టమ్మ, కోరం కుమారి గారి ఇళ్ల నిర్మాణ పనులు పరిశీలించిన పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఇందిరమ్మ ఇల్లు అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లను అందించడమే ప్రభుత్వ లక్ష్యం అని చెప్పరు బేస్ మీట్ వరకు పూర్తి చేసిన వెంటనే లక్ష రూపాయలు లబ్ధిదారుల ఖాతాలో జమ చేస్తామని పేర్కొన్న పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు. ఈ యొక్క కార్యక్రమంలో అశ్వాపురం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

## పొలంపల్లి సియోను ప్రార్ధన మందిరం లో ఈస్టర్ ఆరాధనలు



**ఏప్రిల్ 20,( సీ కే న్యూస్) చేగుంట :**చేగుంట మండల్ పొలంపల్లి సియోను ప్రార్థన మందిరంలో దైవజనులు, పాస్టర్ రాజశేఖర్ ఆధ్వర్యంలో ఆదివారం ఈస్టర్ ఆరాధన వేడుకలు నిర్వహించారు. మందిరంలో ఫాదర్ రాజశేఖర్ ప్రత్యేక ప్రార్థనలు చేస్తూ వాక్యాన్ని బోధిస్తూ నేడు ఏసు క్రీస్తు సమాధి నుంచి సజీవుడై పునరుత్థానం చెందిన దినం అని, అన్నారు హింస ద్వేషాల, ప్రేమా, క్షమాపణలు, నూతనత్వాన్ని ఇస్తాయని, నిరూపించడానికె ఏసుక్రీస్తు సమాధి నుంచి సజీవుడై తిరిగి లేచాడు.అనంతరం భక్తులు ఈస్టర్ శుభాకాంక్షలు తెలుపుకునారు. ఈ కార్యక్రమంలో బ్లెస్లీ, సీయోను, ప్రార్థన మందిర సంఘ పెద్ద బోయెజ్, పీటర్, లాజర్, ఇస్కాక్, జోసెఫ్, యాకూబ్, ఆకుల నరేష్, పౌలు,నేహెమ్య, బన్నీ, విష్ణు, తేజ, విన్ను, అభి, జై, నిస్సి, రూఢీర్, యూదా, సువార్త, లుదియా, మేరీ, సునీత, శార, రజినీ, మరియ, శృతి, శ్రీజ, వైష్ణవి, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వక్ఫ్ బోర్డ్ చట్టాన్ని తక్షణమే ఎత్తివేయాలి..

● నల్ల చట్టాలతో ప్రజల ఆస్తులను దోచుకుంటున్న కేంద్ర ప్రభుత్వం..
● తల్లాడలో అఖిలపక్షం ఆధ్వర్యంలో భారీ ర్యాలీ, నిరసన కార్యక్రమం..




**తల్లాడ ఏప్రిల్ 20 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్:** దేశంలో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన వక్ఫ్ బోర్డు చట్టాన్ని తక్షణమే ఎత్తివేయాలని తల్లాడ అఖిలపక్ష నాయకులు హెచ్చరించారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ముస్లిం మైనార్టీలకు వ్యతిరేకంగా నూతనంగా ప్రవేశపెట్టిన వక్ఫ్ బోర్డు చట్టాన్ని ఎత్తివేయాలని అఖిలపక్ష రాజకీయ పార్టీలు, ముస్లిం మైనార్టీలు ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలు జెండాలతో ఆదివారం తల్లాడలో నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ ర్యాలీలో తల్లాడ మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు రెడ్డెం వీర మోహన్ రెడ్డి, దుగ్గిదేవర వెంకట లాల్, కాంగ్రెస్ నాయకులు రాయల రాము, తుమ్మలపల్లి రమేష్, సిపిఎం నాయకులు శీలం సత్యనారాయణ రెడ్డి, అయినాల రామలింగేశ్వర రావు, నల్లమోతు మోహన్ రావు, ముస్లిం మైనార్టీ నాయకులు హాజరయ్యారు. ముస్లిం మైనార్టీ నాయకులు షేక్. మస్తాన్ అధ్యక్షతన జరిగిన సభలో వారు సందర్భంగా మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని నల్ల చట్టాలతో ప్రజల ఆస్తులను దోసుకుంటుందని విమర్శించారు. ముస్లిం మైనార్టీలకు చెందిన ఆస్తులను దోచుకునేందుకు నూతన చట్టాలను తీసుకువచ్చిందని, వాటిని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. చట్టాలను రద్దు చేయకపోతే ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఇటువంటి ప్రజా వ్యతిరేక విధానాల వలన సామాన్యులు, మధ్యతరగతి ప్రజలు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష పార్టీల నాయకులు గరిడేపల్లి వెంకటేశ్వర్లు, కో ఆప్షన్ సభ్యులు షేక్ యూసుఫ్, మాజీ జెడ్పిటిసి మూకర ప్రసాదు, సదర్ మస్తాన్, నాయర్ సదర్ షేక్ మెహరాజ్, ముస్లిం మైనార్టీల నాయకులు షేక్ పాషా, అక్బర్, కాజా మియా, మైబు, బేగు నాగుల్ మీరా, అజిత, నిజాం, సలీం, సిలార్, మున్నా, డాక్టర్ సైదా, పాల్గొన్నారు.

## తల్లాడ లో పలు శుభకార్యాలలో పాల్గొన్న రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి కార్యాలయం ఇన్చార్జి దయాకర్ రెడ్డి





**తల్లాడ ఏప్రిల్ 20 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్:**తల్లాడ మండలం మల్లవరం గ్రామంలో పూనాటి శ్రీను కుమారుని పుట్టినరోజు వేడుకల్లో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు అదేవిధంగా అన్నారుగూడెం గ్రామంలో షేక్ యాకుబ్ పాష కుమార్తె ఓనీల అలంకరణ వేడుకలో పాల్గొని నూతన వస్త్రాలను బహుకరించి చిన్నారిని ఆశీర్వదించారు పాత మిట్టపల్లి గ్రామంలో పోట్రు రామారావు గారి కుమారుడు వివాహ వేడుకల్లో పాల్గొని పెండ్లి కుమారుని ఆశీర్వదించి నూతన వస్త్రాలను బహుకరించారు అదేవిధంగా అదే గ్రామంలో ఎముకపాటి దర్గయ్య కుమార్తె వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వస్త్రాలను బహుకరించి పెండ్లి వధువును ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గోపిశెట్టి వెంకటేశ్వర్లు రామానుజవరం మాజీ సర్పంచ్ శీలం కోటారెడ్డి మల్లవరం మాజీ ఉప సర్పంచ్ ఎర్రు నరసింహారావు దుండేటి కేశవరెడ్డి పోట్రు శీను గణేశుల రవి ఎముకపాటి అప్పారావు మువ్వ లోకేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

## లూర్ధుమాత పుణ్యక్షేత్రం దేవాలయంలో ఈస్టర్ వేడుకలు.

● క్రైస్తవ సోదరులకు ఈస్టర్ శుభాకాంక్షలు తెలిపిన ఫాదర్ అజయ్ జోసెఫ్.






**తల్లాడ, ఏప్రిల్ 20 (సీకే న్యూస్ ప్రతినిధి విజయ్) :**
మండల కేంద్రంలో ఆర్ సి యం చర్చ్ సంఘ విశ్వాసుల సమక్షంలో ఆదివారం ఈస్టర్ వేడుకలు ఘనంగా జరిగాయి..

క్రైస్తవ సోదర సోదరీమణులకు ఈస్టర్ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఫాదర్ అజయ్. మాట్లాడుతూ ప్రభువైన యేసుక్రీస్తు నేనే ఆల్ఫా. ఒమేగా నేనే మొదటి వాడను. కడపటి వాడను నేనే ఆదియు అంతమైన ఉన్నాను. అని యేసు పలికేను . సర్వ మానవాళి కోసం తన సర్వస్వాన్ని కోల్పోయి చివరకు తన ప్రాణాన్ని కూడా పెట్టి,నేడు తిరిగి లేచి, క్రీస్తు పూర్వం క్రీస్తు శకం అన్న విధానానికి నాంది పలికారని ఈ సందర్భంగా ఫాదర్ అజయ్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ర లూర్దుమాత పుణ్యక్షేత్ర డైరెక్టర్ ఫాదర్ అజయ్ జోసెఫ్. సహాయ గురువులు ఫాదర్ ఫ్రాన్సిస్. ఫాదర్ మరియన్న. శారిటీ సిస్టర్స్. ఉపదేశికులు వివిధ గ్రామాల సంఘస్తులు విశ్వాసిని విశ్వాసులు తదితరులు పాల్గొన్నారు..

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి 10 లక్షలు మంజూరు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి

**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్**
ఎం ఆర్ పి ఎస్ మండల అధ్యక్షులు మేడి శ్రీనివాస్
, యాదాద్రి ( పల్లెర్ల )
ఆత్మకూరు మండల పరిధిలోని పల్లెర్ల గ్రామంలో ఎం ఆర్ పి ఎస్ మండల అధ్యక్షులు మేడి శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇండ్ల పథకం ప్రారంభించి ప్రతి ఒక్కరికి స్వంత గూడు ఉండాలనే మంచి ఉద్దేశ్యంతో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి 5 లక్షల రూపాయలు మంజూరు చేస్తున్న సందర్భంగా పేద వారు ఇండ్లు కట్టుకోవడానికి 5 లక్షలు సరిపోవు కాబట్టి బీసీ , ఎస్ సి , ఎస్ టి , మైనార్టీ వాళ్ళకి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి 10 లక్షల రూపాయలు మంజూరు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని , మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డిని , కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని , ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ని విజ్ఞప్తి చేశారు .



# బి ఆర్ యస్ నుండి కాంగ్రెస్ లోకి వలసలు

### పార్టీ లోకి ఆహ్వానించిన మండల పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్,,, నాయకులు రాయల రాము, తుమ్మలపల్లి రమేష్

**తల్లాడ ఏప్రిల్ 20 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్:** ఆదివారం తల్లాడ పట్టణం నందు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బి ఆర్ఎస్ పార్టీ నుంచి 15 మంది తల్లాడ పట్టణానికి చెందిన ముస్లిం యువకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారిని తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్ కాంగ్రెస్ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ తల్లాడ పట్టణానికి చెందిన ముస్లిం సోదరులు బి ఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీకి రావడం చాలా సంతోషంగా ఉందని ఇలాంటి యువకులు కాంగ్రెస్ పార్టీకి ఎంతో ఉపయోగపడతారని రాబోయే రోజుల్లో మీరందరూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన పథకాలను మీ కుటుంబ సభ్యులకు మరియు ప్రజల్లోకి తీసుకువెళ్లి కాంగ్రెస్ పార్టీని మరింత బలోపితం చేయాలని ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వివరించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ



నాయకులు రాయల రాము, తుమ్మలపల్లి రమేష్ ,యూత్ కాంగ్రెస్ నాయకులు ముస్తఫా,యాకుబ్ పాషా, నన్నేసా, షబ్బీర్ షాష ఆర్.ఎం.పి,నాగులుమీరా,మదర్సా,కాసిం,నాగుల జానీ, రఫీ, షరీఫ్ పాషా, అక్బర్ తదితరులు యువకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## 35 వ వార్డ్ లో నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు



**సి కే న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) ఏప్రిల్ 20 :** ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదిన వేడుకలు అంబరాన్ని అంటే సంబరాలతో విశాఖ దక్షిణ నియోజకవర్గం
35 వ వార్డు పరిధిలో శ్రీ దుర్గాలమ్మ గుడి దగ్గర భారీ కేకు కట్ చేయడం జరిగినది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విశాఖ దక్షిణ నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ మరియు ఎన్టీఆర్ వైద్య సేవ రాష్ట్ర చైర్మన్ మరియు టిడిపి సీనియర్ నాయకులు కొయ్య ప్రసాద్ రెడ్డి ముఖ్య అతిథులుగా విచ్చేసి 35వ వార్డ్ కార్పొరేటర్ విల్లూరి భాస్కరరావు 35వ వార్డు టిడిపి అధ్యక్షులు బొత్స రామిరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ జన్మదిన వేడుకలలో మెగా మెడికల్ క్యాంప్ నిర్వహించడం జరిగినది ఉచిత మెడికల్ పరీక్షలు కంటి పరీక్షలు నిర్వహించడం జరిగినది అలాగే వారి చేతుల మీదుగా ఉచిత మందుల పంపినీ చేయడం జరిగినది వారు మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రంలోనే కాదు భారతదేశంలోనే ఇప్పటివరకు ఏ ముఖ్యమంత్రి ఇవ్వలేని విధంగా 60 సంవత్సరాల పైబడిన ప్రతి ఒక్కరికి అలాగే వితంతవులకు ?4,000 మరియు వికలాంగులకు 6000 రూపాయలు ఇస్తున్న ఘనత సంక్షేమ కూటమి ప్రభుత్వం పెన్షన్ రూపకర్త మన నారా చంద్రబాబు నాయుడు అని అలాగే ఆంధ్ర రాష్ట్రం రాబోయే రోజుల్లో శర వేగంగా ఐటీ రంగం వైపు అభివృద్ధి చెందాలని విజనరీ ఉన్న నాయకులు నారా చంద్రబాబునాయుడు ని అలాగే ఆంధ్ర రాష్ట్రంలో ఉన్న ప్రతి పౌరుడు ప్రముఖ వ్యాపారవేత్తగా ఎదగాలని ఇతర రాష్ట్రాల నుంచి ఇతర దేశాల నుంచి పెట్టుబడిదారులను వలస వచ్చేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్న నాయకులు మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఇటువంటి జన్మదిన వేడుకలు ఎన్నో మరెన్నో జరుపుకోవాలని అలాగే మహిళల పక్షపాతి డ్వాక్రా పొదుపు సంఘాలు దీపం పథకం ద్వారా గా ఇంటింటికి గ్యాస్ స్టవ్ అండ్ సిలిండర్లు పంపిణీ రూపకర్త చేసిన ఘనత కూడా నారా చంద్రబాబునాయుడు కి చెల్లుతుందని అటువంటి నాయకుని నాయకత్వంలో ఈ ఆంధ్ర రాష్ట్రం రాబోయే రోజుల్లో అభివృద్ధి వైపు దూసుకుపోతుందని వారు మాట్లాడటం జరిగింది ఈ కార్యక్రమంలో 35 వార్డు టిడిపి సీనియర్ నాయకులు కార్యకర్తలు శ్రేయోభిలాషులు పాల్గొనడం జరిగినది.

## ఆత్మకూర్ పోలీస్ స్టేషన్ లో బిజెపి నాయకులు ఫిర్యాదు పత్రం

**బిజెపి మండల పార్టీ అధ్యక్షులు గజరాజు కాశీనాథ్ గారి ఆధ్వర్యంలో**
**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ :**భారత ప్రధాని నరేంద్ర మోదీ గారిపై మరియు కేంద్ర మంత్రివర్యులు కిషన్ రెడ్డి గార్ల పైన అనుచితవాక్యాలు చేసిన అంద్దంకి దయాకర్ మరియు అంజన్ కుమార్ యాదవ్ గార్ల పైన ఆత్మకూరు %భూా% లో %దీజీూ% నాయకులు పిర్యాదు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు గజరాజు కాశినాథ్ గారు, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి దయ్యాల కుమారస్వామి, మండల ప్రధాన కార్యదర్శి తవిటి రాంరెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి బండారి సత్యనారాయణ, టౌన్ అధ్యక్షులు లోడి వెంకటయ్య, టౌన్



ఉపాధ్యక్షులు నర్సింగరావు, బూత్ అధ్యక్షులు హరీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మమ్ములను కాపాడాల్సిన బాధ్యత మీదే అని పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి ని ప్రభుత్వ విప్పు బీర్ల ఐలయ్య గ్రామీణ వైద్యుల సంఘం నేతలు మర్యాదపూర్వకంగా కలిశారు




**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ :**
సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం 8 వార్షికోత్సవం భువనగిరి పట్టణ కేంద్రంలో నిర్వహిస్తున్న సందర్భంగా మండల కేంద్రానికి విచ్చేసిన భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి , ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ని సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం నేతలు మర్యాద పూర్వకంగా కలిసి శాలువతో సత్కరించి వార్షికోత్సవ ఆహ్వాన పత్రికను అందజేసి వార్షికోత్సవ కార్యక్రమానికి రావాలని ఆహ్వానించారు . ఈ సందర్భంగా సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం నేతలు వంగ శ్రీనివాస్ , అంబటి రవి కిరణ్ మాట్లాడుతూ గ్రామీణ వైద్యులపై జరుగుతున్న దాడులు , తనిఖీల పేరిట జరుగుతున్న అవమానాలను వారికి వివరించారు . ప్రభుత్వం చొరవ తీసుకుని మమ్ములను కాపాడాల్సిన బాధ్యత మీదే అని పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డిని , ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కి విజ్ఞప్తి చేశారు . వారు మాట్లాడుతూ వార్షికోత్సవ కార్యక్రమానికి తప్పకుండా వస్తామని మాట ఇచ్చారు . గ్రామీణ వైద్యుల సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి మీ సమస్యలను పరిష్కారం చేయడానికి నా వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని అన్నారు . గ్రామీణ వైద్యులకు మా ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందని అన్నారు . ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షులు అండెం సంజీవ రెడ్డి , కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి , కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఉపేందర్ రెడ్డి , పి ఏ సి ఎస్ చైర్మన్ జిల్లాల శేఖర్ రెడ్డి , బత్తిని ఉప్పలయ్య గౌడ్ , సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వంగ శ్రీనివాస్ , మండల ప్రధాన కార్యదర్శి అంబటి రవి కిరణ్ , మండల ప్రచార కార్యదర్శి మస్కు నరేందర్ , సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం నాయకులు తవిటి అచ్చయ్య , శ్రీరాముల అత్రి , కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు .

## ఆత్మకూర్ గ్రామపంచాయతీలో జరిగిన అవినీతి అక్రమాలపై నిఘ



**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్**
విద్యార్థి నాయకులు మహమ్మద్ అహ్మద్
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో యాదాద్రి భువనగిరి జిల్లా భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం అధ్యక్షులు దేవరపల్లి ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ ఆత్మకూరు గ్రామపంచాయతీలో జరిగిన అవినీతి అక్రమాలపై నిగ్గు తేల్చేందుకు మా విద్యార్థి నాయకుడు మహమ్మద్ అహ్మద్ సమాచార హక్కు చట్టం కింద దరఖాస్తు చేసుకోవడం జరిగింది దాదాపుగా మూడు నెలలు పూర్తికావస్తున్న నేటికీ గ్రామపంచాయతీ కి సంబంధించిన ఎటువంటి వివరాలు ఇవ్వలేదు దీనిపై మొదటి అప్పీలు కూడా చేయడం జరిగింది దానికి కూడా ఇప్పటివరకు ఎటువంటి స్పందన లేదు. అక్రమాలపై కలెక్టర్ గారు మరియు జిల్లా పంచాయతీ అధికారి గారికి ఆధారాలతో సహా ఫిర్యాదు చేయడం జరిగింది వాటిపై విచారణ పేరుతో సమయం వృధా చేస్తూ కాలయాపన చేస్తున్నారు. ఎవరిని కాపాడడానికి పంచాయతీ సెక్రెటరీ మరియు మండల పరిషత్ అధికారులు ఈ విధంగా వ్యవహరిస్తున్నారు.మూడు రోజుల్లో అడిగిన వివరాలు ఇవ్వకపోతే కోర్టుకు వెళ్లడానికి కూడా వెనకాడమని హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేసి ప్రతివాదులుగా ఎంపీవో, ఎంపీడీవో, పంచాయతి సెక్రటరీలను చేరుస్తామని హెచ్చరిస్తున్న. అదేవిధంగా కొందరు నాయకులు అక్రమాలపై పోరాడుతున్న మా విద్యార్థి నాయకులను అధికార బలంతో బెదిరింపులకు,దాడులకు ప్రయత్నం చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదని, వెయ్యి మందితో ఆత్మకూరులో ధర్నా నిర్వహిస్తామని హెచ్చరిస్తున్నాం. ప్రభుత్వ అధికారులు కండువా లేని కాంగ్రెస్ కార్యకర్తలు గా వ్యవహరిస్తున్నారూ. రాబోయే రోజు ల్లో ఇదేవిధమైన నిర్లక్ష్యం కొనసాగితే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని తెలియజేస్తునం. ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్.వి మండల అధ్యక్షులు చుంచు నాగరాజు, బి.ఆర్.ఎస్ మండల యువజన అధ్యక్షులు ప్రతి కంఠం. శాంతన్ రాజు , నియోజక వర్గా నాయకులు రాగిరు నరసింహ,నియోజక యువజన వర్గ ప్రధాన కార్యదర్శి మహ్మద్,పట్టణ విద్యార్ధి అధ్యక్షులు గడ్డం సతీష్,మండల యువజన నాయకులు పంజల రాజు,పంజల సాయి తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారిని ఆశీర్వదించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు అనిల్ చౌదరి



**తల్లాడ ఏప్రిల్ 20 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్:**ఆదివారం తల్లాడ మండలం అన్నారుగూడెం గ్రామం లో షేక్ యాకుబ్ పాషా కుమార్తె ఓనీల వేడుకలో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ యూవజన నాయకులు అడపా అనిల్ చౌదరి పాల్గొని చిన్నారిని ఆశీర్వాదించారు .ఈ కార్యక్రమం లో తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తుమ్మలపల్లి రమేష్ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు వారాల అజయ్. యూత్ కాంగ్రెస్ నాయకులు వరికొల్లి వంశీ ఇతరులు పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు

## మోట కొండూరు క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న టీజేయు

- యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మహమ్మద్ షానూర్ బాబా



**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ :** ఆర్కిటిక్ ఓవర్సీస్ ఎద్యుకేషన్ ఎండి, చామల ఫౌండేషన్ వ్యవస్థాపకులు చామల భానుచందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన మోటకొండూర్ ప్రీమియం లీగ్ 20 25 క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ బాబా.. వారితోపాటు బి ఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు చామల ఫౌండేషన్ చైర్మన్ చామల ఉదయ్ చందర్ రెడ్డి మరియు ప్రముఖ న్యాయవాది సామ రాజేందర్ రెడ్డి మరి గ్రామ యువకులు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## ఊరుకుటి గణేష్ ఆధ్వర్యంలో సి.ఎం చంద్రబాబు జన్మదిన వేడుకలు



**సి కే న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) ఏప్రిల్ 20 :** 29 వ వార్డు టీడీపీ పార్టీ అధ్యక్షులు అయినటువంటి ఊరుకుటి గణేష్ ఆధ్వర్యంలో సీతంరాజు సుధాకర్ యొక్క అదేశలు మేరకు నారా చంద్రబాబు నాయుడు యొక్క 76వ పుట్టినరోజు పండుగను పురస్కరించుకొని 29 వ వార్డు నందు గల జగదాంబ జంక్షన్ మరియు కింగ్ జార్జ్ హాస్పిటల్ నందు పలు సేవ కార్యక్రమాలు చేపట్టారు. కూటమి నాయకులు అందరూ కలిసి జగదాంబ జంక్షన్ 29 వ వార్డు పరిధిలో గల మహిళలకు చీరలు మరియు పళ్ళు పంపిణీ చేసారు. ఊరుకుటి నారాయణ రావు కార్పొరేటర్ మరియు బుధల అనురాధ 29 వ వార్డు జనసేన మన్యాల శ్రీనివాస్,29 వ వార్డు ప్రెసిడెంట్ అంగటి శ్రవణ్ కుమార్ బీజేపీ ప్రెసిడెంట్ శేఖర్ మరియు తెలుగుదేశం పార్టీ కు చెందిన సీనియర్ నాయకులు సమక్షంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయి.

## మహేశ్వరం మండలాన్ని ఫ్యూచర్ సిటీలో కలపాలనీ కర్నాటి కళాభవన్ లో ముఖ్య నాయకుల సమావేశం.



**సి. కే న్యూస్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి :** ఆదివారం మహేశ్వరం మండల కేంద్రంలో కర్నాటి కళాభవన్ లో ఫ్యూచర్ సిటీ జేఏసీ అధ్యక్షుడు వత్తుల రఘుపతి అధ్యక్షతన ముఖ్య నాయకులతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. సమావేశంలో అతి త్వరలో మహేశ్వరం మండలం లోని అన్ని గ్రామాలను ఫ్యూచర్ సిటీ లో కలు పాలని భారీ బహిరంగసభ నిర్వహించడానికి తేదీ ఖరారు చేస్తామని తెలియ చేయడం జరిగింది. ఫ్యూచర్ సిటీ లో మన మండలాన్ని కలుప కుంటే మన బతుకులు దీపం కింద చీకటి లాగా మారుతుందని తెలిపారు. అదే విధంగా ప్రతి గ్రామంలో అందరికీ ఫ్యూచర్ సిటీ గురించి అవగాహన వచ్చే విధంగా కృషి చేయాలని సూచించారు. అదేవిధంగా పార్టీలకు అతీతంగా అందరూ బాగ స్వాములు కావాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ఫ్యూచర్ సిటీ జేఏసీ అధ్యక్షులు వత్తుల రఘుపతి గౌరవ అధ్యక్షులు కర్ణాటి మనోహర్, ఫ్యూచర్ సిటీ జేఏసీ ప్రధాన కార్యదర్శి వర్కల యాదగిరి గౌడ్, %=% అందె నాయక్, యెడమ మోహన్ రెడ్డి, కరోల్లా చంద్రయ్య ముదిరాజు, పోతర్ల సుదర్శన్ యాదవ్, దత్తు నాయక్, గొట్టి ముక్కుల జగన్ రెడ్డి, స్వర్ణ గంటి సుభాష్, జోరాళ రమేష్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.ద

## RJC కృష్ణ కు కల్వకుంట్ల కవిత పరామర్శ



**సికె న్యూస్ ప్రతినిధి**

ఖమ్మం జిల్లా పర్యటనలో భాగంగా ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఎమ్మెల్సీ మరియు ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర తో కలిసి కాలి గాయం నుండి కోలుకుంటున్న ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ నాయకులు ఆర్జేసి కృష్ణ ని పరామర్శించడం జరిగింది. వారు పూర్తిగా కోలుకొని ఆరోగ్యంగా ఉండాలని కోరుకుంటున్నాను.

ఈ కార్యక్రమంలో వారి వెంట మాజీ ఎమ్మెల్యేలు బానోతు హరిప్రియ, బానోతు చంద్రావతి, మదన్ లాల్ తదితరులు పాల్గొన్నారు.

# చిట్ట చివరి ఆయకట్టుకు సాగునీరు అందించేందుకు చర్యలు.....

- డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క మల్లు
- తక్కువ ఖర్చుతో అధిక ఆయకట్టు వచ్చే ప్రాజెక్టులకు ప్రాధాన్యత
- మధిర మండలంలో ఎత్తిపోతల పథకాలు, చెక్ డ్యాం నిర్మాణం, రోడ్డు నిర్మాణ, అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసిన డిప్యూటీ సి.ఎం.



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం/మధిర, ఏప్రిల్ -20:** చిట్ట చివరి ఆయకట్టుకు సాగునీరందేలా ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టినట్లు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు.

ఆదివారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఇంచార్జ్ కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి మధిర మండలంలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసారు.

ఈ సందర్భంగా సిరిపురం గ్రామ శివారులో ఉప ముఖ్యమంత్రిని మంగళహారతులతో ఘనంగా స్వాగతం పలికి దారి వెంట పూల వర్షం కురిపిస్తూ మహిళలు తమ అభిమానాన్ని చాటుకున్నారు.

సిరిపురం గ్రామంలో 1240 ఎకరాలకు సాగునీరు అందించే లక్ష్యంతో 6 కోట్ల 85 లక్షలతో చేపట్టిన చెక్ డ్యామ్ నిర్మాణ పనులకు, సిరిపురం గ్రామంలో ఐదు కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన ప్రభుత్వ జూనియర్ కళాశాల నూతన భవన నిర్మాణానికి, 10 కోట్ల 31 లక్షల అంచనా వ్యయంతో చేపట్టిన మధిర ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణా సంస్థ భవన నిర్మాణ పనులకు ఉపముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు.

మహాదేవపురం గ్రామంలో సుమారు 952 ఎకరాలకు సాగునీరు అందించేందుకు 12 కోట్ల 14 లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన మహాదేవాపురం ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభించి, రాయపట్నం గ్రామంలో 1079 ఎకరాలకు సాగునీరు అందించే లక్ష్యంతో చేపట్టిన రాయపట్నం ఎత్తిపోతల పథకం నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.

మధిర మునిసిపాలిటీ 3వ వార్డు, అంబారుపేటలో మధిర నుండి ములుగుమాడు వయా నిదానపురం వరకు ఉన్న రహదారిని 25 కోట్ల అంచనా వ్యయంతో రెండు వరసల రహదారిగా అభివృద్ధి చేయుటకు చేపట్టిన రోడ్డు విస్తరణ పనులకు ఉపముఖ్యమంత్రి, శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ మధిర మండలం సిరిపురం గ్రామంలో 1240 ఎకరాలకు సాగునీరు అందించే దిశగా వైరా నదిపై 6 కోట్ల 85 లక్షలతో చెక్ డ్యాం నిర్మిస్తున్నామని, చెక్ డ్యామ్ నిర్మాణం వల్ల పరిసర ప్రాంతాల్లో భూగర్భ జలాలు పెరిగి వ్యవసాయ వృద్ధికి దోహద పడతాయని, వేసవి, చలి కాలంలో భూగర్భ జలాల కొరత తగ్గిపోతుందని అన్నారు.

చెక్ డాం పైన 3 చిన్న ఎత్తిపోతల పథకాలు ఉన్నాయని, చెక్ డ్యాం నిర్మాణం వల్ల బ్యాక్ వాటర్ 1.5 కిలో మీటర్ల వరకు ఉంటుందని, చిన్న ఎత్తిపోతల పథకాలకు సంవత్సరం పాటు నీరు అందుబాటులో ఉంటుందని, నది గర్భం సమీపంలో గల గ్రామాలలో భూగర్భ జలాలు అధికంగా పెరుగుతాయని ఉప ముఖ్యమంత్రి తెలిపారు.

గత ప్రభుత్వం భారీగా అప్పులు చేసి ఖర్చు చేసినప్పటికీ ఆయకట్టు సృష్టించడంలో వైఫల్యం చెందిందని, ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తక్కువ ఖర్చుతో కూడుకున్న పనులు చేపట్టి అధిక ఆయకట్టు సాధించడమే లక్ష్యంగా పని చేస్తున్నామని అన్నారు.

పేదల సంక్షేమం అభివృద్ధి కార్యక్రమాలను ప్రజా ప్రభుత్వం సమాంతరంగా చేపడుతుందని అన్నారు. గత ప్రభుత్వం సృష్టించిన ఆర్థిక విధ్వంసాన్ని సరిచేస్తూ ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని అన్నారు.

మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్య శ్రీ పరిమితి 10 లక్షలకు పెంపు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ సరఫరా, 40 శాతం డైట్ చార్జీలు, 200 శాతం కాస్మోటిక్స్ చార్జిల పెంపు వంటి కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. కార్పోరేట్ కు దీటుగా మన పిల్లలు చదువుకోవాలని యంగ్ ఇండియా సమీకృత విద్యాలయాలను నిర్మిస్తున్నామని అన్నారు. అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు అందిస్తామని, మొదటి దశలో నిరుపేదలకు మంజూరు చేస్తామని అన్నారు.

రైతుల సంక్షేమం దిశగా రెండు లక్షల రుణమాఫీ, రైతు భరోసా, సన్న బియ్యం పండించిన రైతులకు క్వింటాల్ వడ్లకు 500 రూపాయల బోనస్, రైతు బీమా, ఉచిత విద్యుత్ కు పెద్ద ఎత్తున నిధులు ఖర్చు చేశామని అన్నారు.

మహిళలను సంపన్నులుగా చేసే దిశగా ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద వివిధ పనులు చేపట్టామని, ఇందిరమ్మ క్యాంటీన్ లు ఏర్పాటు, మండలాలలో పెట్రోల్ బంకుల ఏర్పాటు, రైస్ మిల్లులో ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని అన్నారు.

ఈ సమావేశంలో ఇరిగేషన్ ఖమ్మం సిఇ ఓ.వి. రమేష్ బాబు, విద్యుత్ శాఖ ఎస్ఇ శ్రీనివాసా చారి, ఆర్ అండ్ బి ఎస్ఇ యుగంధర్, ఇరిగేషన్ కల్లూరు సర్కిల్ ఎస్ఇ జి.వాసంతి, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, పీఆర్ ఇఇ వెంకట్ రెడ్డి, ఇరిగేషన్ మధిర డివిజన్ ఇఇ సి.హెచ్. రామకృష్ణ, మధిర డిఇఇ వి. నాగ బ్రహ్మయ్య, సిరిపురం ఏఇఇ బి.శివ సాగర్, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ధాన్య కొనుగోలు వేగవంతం చేయాలి..

- అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి
- తల్లాడ మండలం రంగంబంజర ధాన్య కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చెందిన అదనపు కలెక్టర్



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, ఏప్రిల్ -20:** ధాన్య కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు. ఆదివారం అదనపు కలెక్టర్ తల్లాడ మండలం, రంగంబంజర గ్రామంలో ఏర్పాటుచేసిన ధాన్య కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేశారు.

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్, కొనుగోలు కేంద్రంలో ఇప్పటివరకు సేకరించిన ధాన్యం వివరాలు, ట్యాబ్ ఎంట్రీ, రైతులకు డబ్బు చెల్లింపు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ధాన్యం వచ్చిన వెంటనే నాణ్యతా ప్రమాణాలు పరిశీలించాలని, కొనుగోలు చేసిన ధాన్యం ట్యాబ్ ఎంట్రీ చేసి, సంబంధిత రైస్ మిల్లులకు తరలించాలని అన్నారు.

కొనుగోలు కేంద్రంలో ఏర్పాటుచేసిన ఆటోమేటిక్ ప్యాడీ క్లినర్ ను అదనపు కలెక్టర్ పరిశీలించారు. పనితీరును అధికారులు, రైతులను అడిగి తెలుసుకున్నారు. కేంద్రంలో రైతులకు ఇబ్బందులు కలగకుండా అన్ని సదుపాయాల కల్పన చేస్తున్నట్లు అదనపు కలెక్టర్ అన్నారు.

అదనపు కలెక్టర్ తనిఖీల సందర్భంగా జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్ కుమార్, అధికారులు తదితరులు ఉన్నారు.

# భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా భూ భారతి చట్టం రూపకల్పన.....

**అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి**

**మనిషికి ఆధార్ కార్డు లాగా భూమికి భూదార్ సంఖ్య కేటాయింపు ప్రణాళిక**

**నేలకొండపల్లి మండలం రావిగూడెం గ్రామంలో నిర్వహించిన భూ భారతి చట్టం రెవెన్యూ సదస్సు కార్యక్రమంలో పాల్గొన్న అదనపు కలెక్టర్**



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం/నేలకొండపల్లి, ఏప్రిల్ -20:** భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం నూతన ఆర్.ఓ.ఆర్. భూ భారతి చట్టం రూపకల్పన చేసిందని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి అన్నారు.

ఆదివారం నేలకొండపల్లి మండలంలోని రావిగూడెం గ్రామంలో నిర్వహించిన భూ భారతి చట్టం రెవెన్యూ సదస్సు కార్యక్రమం లో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కరించడమే లక్ష్యంగా ప్రభుత్వం భూ భారతి చట్టం రూపొందించిందని, ముందుగా రాష్ట్రంలోని 4 మండలాల్లో పైలెట్ ప్రాజెక్టు క్రింద ఈ చట్టం అమలు చేస్తున్నారని, వీటిలో మన ఖమ్మం జిల్లాలోని నేలకొండపల్లి మండలం ఒకటని అన్నారు.

గ్రామంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి భూ సమస్యలపై దరఖాస్తులు స్వీకరించి వాటిని పరిష్కరించడం జరుగుతుందని అన్నారు.

భూ సమస్యలపై అధికారులు అందించిన ఆర్డర్లపై భూ భారతి చట్టం ప్రకారం అప్పీల్ చేసుకునే అవకాశం ఉందని, రెవెన్యూ డివిజన్ అధికారి నిర్ణయంపై కలెక్టర్ వద్ద, కలెక్టర్ నిర్ణయంపై భూ ట్రిబ్యునల్ వద్ద అప్పీల్ చేసుకోవచ్చని, గతంలో ధరణి వ్యవస్థ ఉన్నప్పుడు ఏదైనా అభ్యంతరాలు ఉంటే నేరుగా సివిల్ కోర్టుకు మాత్రమే వెళ్లాల్సి ఉండేదని, నేడు అప్పీల్ వ్యవస్థకు అవకాశం కల్పించిందని అన్నారు.

రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రతి గ్రామంలో గ్రామ పరిపాలన అధికారులను నియమించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. మనిషికి ఆధార్ కార్డు లాగా భూమికి భూదార్ సంఖ్య కేటాయింపు ప్రణాళిక చేస్తుందని, దీని ద్వారా భూ ఆక్రమణలకు చెక్ పెట్టవచ్చని అన్నారు.

భూ హక్కుల రికార్డుల్లో తప్పుల సవరణకు అర్హులైన వారు మన జిల్లాలో నూతన చట్టం అమల్లోకి వచ్చిన ఏడాదిలోగా దరఖాస్తు చేసుకోవాలని, ఆ దరఖాస్తులను పరిశీలించి రెవెన్యూ డివిజన్ అధికారి, జిల్లా కలెక్టర్ ఒక నిర్ణయం తీసుకుంటారని,దరఖాస్తుదారునికి ఏమైనా అభ్యంతరాలు ఉంటే కలెక్టర్, భూమి ట్రిబ్యూనల్ లో అప్పీల్ చేసుకోవచ్చని అదనపు కలెక్టర్ తెలిపారు.

పెండింగ్ లో ఉన్న సాధా బైనామా పరిష్కారం కోసం భూ భారతి చట్టంలో ప్రభుత్వం అవకాశం కల్పించిందని అన్నారు. పిఓటి, ఎల్.టి.ఆర్, సీలింగ్ చట్టాల ఉల్లంఘనలు లేని దరఖాస్తులను క్రమబద్ధీకరణ చేసి నాటి స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజు, 100 రూపాయల అపరాధ రుసుం వసూలు చేసి సర్టిఫికెట్ జారీ చేస్తారని, హక్కుల రికార్డులు వివరాలను నమోదు చేసి పాసు బుక్ జారీ చేస్తారని అన్నారు.

వారసత్వం లేదా వీలునామా ద్వారా భూమిపై హక్కుల సంక్రమిస్తే తహసిల్దార్ విచారణ జరిపి హక్కుల రికార్డుల్లో మ్యూటేషన్ చేస్తారని, నిర్ణిత గడువు లోగా పూర్తి చేయకుంటే ఆటోమేటిక్ గా మ్యూటేషన్ జరుగుతుందని అన్నారు.

భూ భారతి చట్టంపై అవగాహన కల్పించేలా కర పత్రాలను పంపిణీ చేశామని, ప్రజలు వీటిని గమనించాలని ఏమైనా సందేహాలు ఉంటే తీర్చడానికి అధికారులు ఎప్పుడూ సిద్ధంగా ఉంటారని అన్నారు.

రావిగూడెం గ్రామంలో చేపట్టిన రెవెన్యూ సదస్సులో భూ సమస్యలకు సంబంధించి అధికారులు 64 దరఖాస్తులు వివిధ భూ సమస్యలకు సంబంధించి స్వీకరించారు. స్వీకరించిన దరఖాస్తులకు అధికారులు రశీదులు అందజేశారు.

షెడ్యూల్ ప్రకారం మండలంలోని బోదలబండ గ్రామంలో ఆదివారం తహసీల్దార్ తఫజ్జుల్ హుస్సేన్ రెవెన్యూ సదస్సు నిర్వహించి 103 దరఖాస్తులు వివిధ భూ సమస్యలపై గ్రామస్థుల నుండి స్వీకరించి, దరఖాస్తుదారులకు రశీదులు అందించారు.

ఈ కార్యక్రమంలో ఎస్డీసి, పాలేరు నియోజకవర్గ నోడల్ అధికారిణి ఎం. రాజేశ్వరి, మండల తహసిల్దార్ వెంకటేశ్వర్లు, నాయబ్ తహసీల్దార్ ఇమ్రాన్, ఆర్ఐ లు శ్రీనివాస్, రవి, రైతులు, వివిధ వర్గాల ప్రజలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బంజారాలకు ఎస్టీ రిజర్వేషన్ కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీదే

- ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి



**సికె న్యూస్ ప్రతినిధి:** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల పరిషత్ కార్యాలయ ప్రాగణం నందు శ్రీశ్రీశ్రీ సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ బోగ్ బండార్ వేడుకల్లో ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి పాల్గొన్నారు వారితోపాటు మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు శ్రీ పోరిక బలరాం నాయక్ డోర్నకల్ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ తో కలిసి బంజారా ఆత్మీయ సమావేశంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి మాట్లాడుతూ బంజారాలకు ఎస్టీ రిజర్వేషన్ కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీదే అని అన్నారు 1975 కు ముందు లంబాడీలకు ఎస్టి రిజర్వేషన్ లేదని, స్వర్గీయ నూకల రామచంద్రారెడ్డి గారి ప్రత్యేక చొరవతో ఆనాటి ప్రధాని స్వర్గీయ ఇందిరా గాంధీ తో మాట్లాడి లంబాడీలకు ఎస్టీ రిజర్వేషన్ కల్పించడం జరిగిందని చెప్పారు బంజారాలు భాష, సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడి భావి తరాలకు అందించాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జెన్నా రెడ్డి భరత్ చంద్రారెడ్డి నాయకులు నూకల అభినవ రెడ్డి, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు కొప్పుల చంద్రశేఖర్, వంటి కొమ్ము యుగంధర్ రెడ్డి, గంధసిరి అంబరీష్, పి రఘువీరారెడ్డి, కొంపెల్లి శ్రీనివాసరెడ్డి, భానోత్ రామ్ లాల్ తదితరులు పాల్గొన్నారు

## కోటపాడు లో షేక్ ఆరీఫ్ కుమార్తెను ఆశీర్వదించిన ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామ సహాయం రఘురామిరెడ్డి



**సికె న్యూస్ ప్రతినిధి**
రఘునాథపాలెం మండలం కోటపాడు గ్రామానికి చెందిన ముస్లిం మైనార్టీ నాయకుడు షేక్ ఆరీఫ్ కుమార్తె వివాహ సందర్భంగా కోటపాడు లోని వారి నివాసానికి వెళ్లి కుమార్తె రెహానా ను ఆశీర్వదించి ఈ సందర్భంగా షేక్ ఆరీఫ్ కుటుంబ సభ్యులతో ఆప్యాయంగా మాట్లాడినారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భూక్య బాలాజీ, స్థానిక నాయకులు కొట్టేముక్కల నాగేశ్వరరావు, సుధాకర్, అరివికట్ల సుధీర్, టెలిఫోన్ అడ్వైజర్ కమిటీ సభ్యులు ఎస్.కే ఇమామ్ భాయ్, ఉమ్మినేని కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పువ్వాడ నాగేశ్వరరావు ని పరామర్శించిన కల్వకుంట్ల కవిత ..



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం:** కల్వకుంట్ల కవిత ఖమ్మం పర్యటనలో భాగంగా సీనియర్ నాయకులు పువ్వాడ నాగేశ్వరరావు ఇంటివద్ద వారిని కలిసి ఆరోగ్య పరిస్థితితులను అడిగి తెలుసుకున్నారు వారి సతీమణి విజయలక్ష్మి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.
వారితో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఉన్నారు.

## వక్ఫ్ సవరణ చట్టం 2025 రాజ్యాంగ వ్యతిరేకం..




- మరో విభజనకు బిజెపి కుట్రలు...నేడు ముస్లింలు... రేపు క్రిస్టియన్లు టార్గెట్..
- సంఘటిత ఉద్యమాల ద్వారానే బీజేపీ కుట్రలను తిప్పి కొట్టాలి..
- పలు పార్టీల, ప్రజాసంఘాల నాయకులు..

**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం ఏప్రిల్ 20.** వక్ఫ్ సవరణ చట్టం 2025 రాజ్యాంగ వ్యతిరేకమని, దేశంలో మరో విభజనకు బిజెపి కుట్ర పన్నుతోందని, వక్ఫ్ సవరణ చట్టం పేరుతో ముస్లింలను టార్గెట్ చేసిన భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం రేపు క్రిస్టియన్లను కూడా టార్గెట్ చేయనుందని, సంఘటిత ఉద్యమాల ద్వారానే దీనిని మనం తీపి కొట్టాల్సిన అవసరం ఉందని పలు పార్టీల నాయకులు, ప్రజా సంఘాల బాధ్యులు పిలుపునిచ్చారు.
ఆదివారం స్థానిక ఎస్ ఆర్ కన్వెన్షన్ హాలు లో ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా ఖమ్మం యూనిట్ ఆధ్వర్యంలో మహమ్మద్ అసద్ అధ్యక్షతన జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో వారు మాట్లాడారు. తొలుత జమాతే ఇస్లామీ హింద్ నాయకులు మహమ్మద్ సాదిక్ మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యానికి రాజ్యాంగమే ఊపిరి అని , కేంద్రంలోని ప్రభుత్వం తీసుకొచ్చిన వక్ఫ్ సవరణ చట్టం రాజ్యాంగ వ్యతిరేకం కాబట్టి ప్రభుత్వం ఈ చట్టాన్ని ఉపసంహరించుకునే అంతవరకు ప్రణాళిక బద్ధమైన కార్యాచరణ తలపెట్టాలని పిలుపునిచ్చారు.
రాజ్యాంగ పీఠికను చదివి, వినిపించి, దాని స్ఫూర్తిని కాపాడుకోవాలని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పువ్వాళ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ గతంలో ముస్లిం మైనార్టీల లక్ష్యంగా తీసుకువచ్చిన సి ఏ ఏ, ఎన్ఆర్సి లకు వ్యతిరేకంగా పోరాడిన విషయాన్ని గుర్తు చేస్తూ మత స్వేచ్ఛను హరిస్తున్న వంటి వక్ఫ్ సవరణ చట్టం తో మరోసారి బిజెపి ప్రభుత్వం మతకలహాలను రెచ్చగొట్టాలని చూస్తోందనీ ఆరోపించారు. తమ నాయకుడు రాహుల్ గాంధీ చేపట్టిన పాదయాత్ర మతసామరస్యం కోసం అని , వక్ఫ్ సవరణ చట్టంకు వ్యతిరేకంగా జరిగే పోరాటాలకు తమ పార్టీ మద్దతు ఇవ్వటమే కాకుండా సంఘీభావం కూడా తెలుపుతుందని స్పష్టం చేశారు.
సిపిఐ జాతీయ నాయకులు బాగా హేమంతరావు మాట్లాడుతూ ముస్లింల ప్రయోజనాలను దెబ్బతీస్తూ వారి మత స్వేచ్ఛ హక్కులను కాలరాసే ఈ వక్ఫ్ చట్టం ప్రమాదకర చట్టమని అభివర్ణించారు. ప్రజాస్వామిక , లౌకిక ,మేధావి వర్గాలు సంఘటితంగా దీనిని వ్యతిరేకిస్తూ పోరాడాలని పిలుపునిచ్చారు.
లేకుంటే మరింత ప్రమాదకరమైన చట్టాలు వస్తాయని ఆందోళన వ్యక్తం చేశారు. మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి పార్టీ ఈ దేశాన్ని హిందూ దేశంగా మార్చే క్రమంలో ఒక్కో అడుగు వేస్తోందని , దీనిని గమనిస్తూ ప్రణాళిక బద్ధమైన కార్యాచరణ సిద్ధం చేయాలని పిలుపునిచ్చారు. ఐఎంఏ కార్యదర్శి డాక్టర్ జగదీష్ , కాంగ్రెస్ నేత, మస్జిద్ ఏ ఆయేషా (సదర్) ప్రెసిడెంట్ షేక్ అబ్దుల్ రషీద్,ప్రజాపంథా మాస్ లైన్ కార్యదర్శి గోకినపల్లి వెంకటేశ్వరరావు , సిపిఎం రాష్ట్ర నాయకులు ఎం . సుబ్బారావు , తెలంగాణ ఉద్యమకారులు డాక్టర్ కెవి కృష్ణారావు, పి డి ఎస్ యు నాయకులు ఆజాద్ , గ్రంధాలయ మాజీ చైర్మన్ ఖమర్ లు మాట్లాడుతూ... వక్ఫ్ సవరణ చట్టం రాజ్యాంగ వ్యతిరేకం, ఈ చట్టం రద్దయేంతవరకు నిర్వహించే ప్రతి పోరాటం లో పాల్గొంటామని హామీ ఇచ్చారు.
ప్రముఖ సామాజిక ఉద్యమకారుడు డాక్టర్ గోపీనాథ్ మాట్లాడుతూ.. దేశ విభజనకు కారణం గాంధీ , నెహ్రూ అంటూ నిత్యం ఆరోపించే బిజెపి, ఆర్ఎస్ఎస్ లు మరోసారి దేశ విభజనకు కుట్ర పన్నుతున్నారని ఆరోపించారు. సవాస్కర్ ద్వి జాతి సిద్ధాంతమే దేశ విభజనకు దారి తీసిన విషయాన్ని గుర్తుంచుకోవాలని , ఆదాని , అంబానీలకు ఈ భూములను అప్పగించే క్రమంలో వక్ఫ్ సవరణ చట్టం ను ప్రవేశపెట్టారని విమర్శించారు.
ఉత్తర భారతదేశం , దక్షిణ భారతదేశం విభజన వాదాన్ని కూడా బిజెపి ఒక పన్నాగం మొదలు పెట్టిందని , నేడు ముస్లింలను టార్గెట్ చేసిన బిజెపి ప్రభుత్వం రేపు క్రిస్టియన్లను కూడా టార్గెట్ చేయడం ఖాయమని ఆందోళన వ్యక్తం చేశారు. అందుకే సంఘటిత ఉద్యమాల ద్వారానే ఇటువంటి చట్టాలను తీపి కొట్టాలని పిలుపునిచ్చారు.
ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు ఖమ్మం యూనిట్ బాధ్యులు మహమ్మద్ అసద్ మాట్లాడుతూ.. యూపీఏ హయాంలో ప్రతిపక్షంలో కూర్చున్న నేటి బిజెపి ఆనాడు వక్ఫ్ బోర్డు బలోపేతం చేసే సవరణలకు మద్దతు పలికిందని గుర్తు చేస్తూ నేడు రాజ్యాంగం , ప్రజాస్వామ్యం కు వ్యతిరేకంగా వక్ఫ్ సవరణ చట్టం 2025 ను రూపొందించడం వెనుక కుట్రలను నిషితంగా పరిశీలించాలన్నారు.
మరో ఆల్ ఇండియా పర్సనల్ లా బోర్డు సభ్యులు మౌలానా మొహమ్మద్ సయీద్ అహ్మద్ ఖాస్మీ మాట్లాడుతూ.. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో పలువురు ఇచ్చిన సలహాలు , సూచనలను పైన నివేదిస్తామని , దేశవ్యాప్త కాలమాన పరిస్థితులను గమనిస్తూ ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు ప్రణాళికబద్ధ కార్యాచరణ ప్రకటిస్తుందని స్పష్టం చేస్తూ ఈనెల 30వ తేదీన రాత్రి 9 గంటల ప్రాంతంలో పది నిమిషాల పాటు తమ తమ ఇళ్లల్లో విద్యుత్ సరఫరా నిలుపుదల చేసి వక్ఫ్ సవరణ చట్టం 2025 పై నిరసన ప్రకటించాలని పిలుపునిచ్చారు.
ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు మరో సభ్యులు మహమ్మద్ ఇలియాస్ మాట్లాడుతూ.. దేశంలో తొమ్మిది లక్షల ఎకరాల వక్ఫ్ భూమి , ఈ భూమిలో వెలసిన మదర్సాలపై కేంద్ర ప్రభుత్వ కన్ను పడిందని , దీనిని హస్తగతం చేసుకోవడంతోపాటు అంబానీ , ఆదానిల కు కట్టబెట్టే కుట్రలో భాగంగా వక్ఫ్ సవరణ చట్టం 2025 ను తీసుకొచ్చారని ఆరోపించారు. ఇది ప్రమాదకరమైన ధోరణి అని ముస్లింలకు మాత్రమే కాకుండా మిగతా వారికి కూడా ప్రమాద మేనని పేర్కొన్నారు.
కలిసి వచ్చే పార్టీలతో వివిధ సంఘాలతో ఉద్యమాలు పోరాటాలు సంఘటితంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు.
ముఫ్తీ రవూఫ్ దివ్య గ్రంథం ఖురాన్ పఠనం , ముఫ్తీ జలాలుద్దీన్ దువా చేశారు. ఈకార్యక్రమంలో మౌలానా అబ్దుల్ సత్తార్, లింగాల రవికుమార్, భాష , పుల్లారావు , దండి భాస్కర్ , మహమ్మద్ సలాం , అశోక్ , కిషన్ నాయక్ , ఎంపీజే ఖాసీం , జే ఐ హెచ్ నాయకులు ఖలీల్ అహ్మద్ ఖాన్ , ముజీబ్ , కాంగ్రెస్ నాయకులు చోటే బాబా, తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమావేశం

**19 సంవత్సరాల తరువాత కలుసుకున్న బాల్య మిత్రులు**
**ఆనాటి స్మృతులు గుర్తు చేసుకుంటూ ఆనందహేళ**



**సి కె న్యూస్ ప్రతినిధి:** 2005-06 న క్రాంతి విద్య మందిర్ పాఠశాల లో పదవ తరగతి చదువుకున్న విద్యార్థులు 19 సంవత్సరాల తరువాత పాలేరు గ్రామపంచాయతీ ఫంక్షన్ హాల్ నందు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా తమకు విద్యాబుద్ధులు నేర్పించిన గురువులను సన్మానిస్తూ వారితో ఉన్న జ్ఞాపకాలను మిత్రులతో ఉన్న అనుబంధాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా చైనా బోర్డర్లో విధులు నిర్వహిస్తున్న తమ మిత్రుడు ఐటిబిపి జవాన్ దేశ్ కుమార్ నాయక్ ను గుర్తు చేసుకుంటూ "జై జవాన్ జై కిసాన్" అంటూ నినాదాలు చేస్తూ సందేశాన్ని పంపించారు. ఇన్ని సంవత్సరాల తర్వాత ఇలా కలుసుకోవడం చాలా సంతోషంగా ఉందని వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా క్రాంతి విద్యా మందిర్ ప్రిన్సిపాల్ ఎస్ వెంకన్న, ఉపాధ్యాయులు డి.వి.చారి, వెంకన్న, సైదులు, వెంకన్న,అంజి, వీరన్న, నాయక్ పాల్గొన్నారు. పాలేరు, హట్యా తండా, మల్లాయిగూడెం, జుర్ఖుల్ రావు పేట, గురవాయిగూడెం,కొత్తూరు, దుబ్బ తండ, నరసింహులగూడెం పరిసర ప్రాంతాలకు చెందిన(పూర్వ విద్యార్థి,విద్యార్థినీలు) మిత్రులందరూ పాల్గొన్నారు.

## బాలికలకు మెరుగైన వసతులతో విద్యా బోధన..... అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి

- జిల్లాలోకి ఇతర రాష్ట్రాల ధాన్యం రాకుండా పకడ్బందీ చర్యలు
- ముదిగొండ మండలంలోని న్యూ లక్ష్మీపురం గ్రామంలో కేజీబీవి, వల్లభి చెక్ పోస్ట్ లను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్



**సికె న్యూస్ ప్రతినిధి ముదిగొండ/ఖమ్మం, ఏప్రిల్ -20:** కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల్లో బాలికలకు మెరుగైన వసతులతో విద్యా బోధన అందించాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి అన్నారు.
ఆదివారం ముదిగొండ మండలం, న్యూ లక్ష్మీపురం గ్రామంలో కేజీబీవి, వల్లభి సరిహద్దు చెక్ పోస్ట్ లను అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి తనిఖీ చేశారు.
ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి కేజిబీవీలో అందిస్తున్న భోజనం, విద్యా బోధన, వసతుల వివరాలను విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు.
ప్రభుత్వ నిబంధనల ప్రకారం కేజీబీవీ నిర్వహణ పకడ్బందీగా ఉండాలని అన్నారు. విద్యార్థులకు రెగ్యులర్ గా నాణ్యమైన భోజనం అందించాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.
అంతకుముందు వల్లభి షేర్ మహమ్మద్ రోడ్డు వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ ను అదనపు కలెక్టర్ తనిఖీ చేశారు. మన జిల్లాలోకి ఇతర రాష్ట్రాల నుంచి ధాన్యం రవాణా జరిగేందుకు వీలు లేదని, పకడ్బందీగా నిఘా పెట్టాలని అన్నారు.
ఈ పర్యటనలో అదనపు కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు, తదితరులు ఉన్నారు.

## నాటక రంగ అభివృద్ధికి కృషి చేస్తా ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం:** నెల నెల వెన్నెల అభ్యుదయ సంస్కృతిక కదంబం ఖమ్మం కళాపరిషత్ మరియు ప్రజా నాట్య మండలి ఖమ్మం జిల్లా కమిటీ వారి సహకారము తో అమరజీవి అన్నాబత్తుల రవీంద్రనాద్ కళాసాంకృతిక సంస్థ ఖమ్మం వారి ఆధ్వర్యంలో భక్త రామదాసు కళాక్షేత్రం ఖమ్మం నందు సిరిమువ్వ కల్చరల్ హైదరాబాద్ వారిచే 93 వ నెల నెలా వెన్నెల -హక్కు నాటిక ప్రదర్శన కార్యక్రమాన్ని ఈ సాయంత్రం ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డిగారు ప్రారంభించారు.
ఈ సందర్భంగా మాట్లాడుతూ 93 నెలలుగా నెల నెలా వెన్నెల కార్యక్రమాన్ని కొనసాగించడం అభినందనీయం అన్నారు. నేడు కనుమరుగవుతున్న నాటక రంగాన్ని బతికించాలని ఎన్నో అడ్డంకులు ఎదురైనా వాటిని ఎదుర్కొంటూ నాటక రంగాన్ని బ్రతికిస్తున్న నిర్వహకుల కృషి అభినందనీయం అన్నారు. ఖమ్మం కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి భక్త రామదాసు కళాక్షేత్ర అభివృద్ధికి మరియు నాటక రంగ అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. భవిష్యత్తులో నాటక రంగ రక్షణకు ఎల్లప్పుడూ తన సహకారం ఉంటుందని అభయమిచ్చారు. హక్కు నాటిక ప్రదర్శనను ప్రేక్షకులతో కలసి వీక్షించారు తర్వాత పలువురు కళాకారులకు బహుమతులు అందజేశారు. నెల నెల వెన్నెల కార్యక్రమా నిర్వాహకులు ఎంపీ గారిని సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమములో అధ్యకులు మోటామఱ్రి జగన్మోహన్ రావు , కార్యదర్శి అన్నబత్తుల సుబ్రమణ్యకుమార్, కె దేవేంద్ర, డా. నాగబతిని రవి, నామ లక్ష్మీ నారాయణ, వేముల సధానంద్ మరియు ప్రముఖ న్యాయ వాదులు ముదిరెడ్డి నిరంజన్ రెడ్డి , స్వామి రమేష్ కుమార్, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు కొప్పుల చంద్రశేఖర్, కంపాటి వెంకన్న , పాప నాయక్ , యం. డి మాజీద్ కానుగులు రాధాకృష్ణ తదితుర్లు పాల్గొన్నారు.

## ఏప్రిల్ 27న జరిగే బిఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయండి:మాజీ మంత్రి పువ్వాడ..



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం:** ఈనెల 27న వరంగల్ బిఆర్ఎస్ రజతోత్సవ సభకి అన్ని నియోజకవర్గాల నుండి భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు.
ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం నందు ఉమ్మడి ఖమ్మం జిల్లా నాయకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి స్వర్ణాంధ్ర సృష్టికర్త నారా చంద్రబాబు నాయుడు 75వ, జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించిన కొయ్యలగూడెం కూటమి నాయకులు..



**కొయ్యలగూడెం జంగారెడ్డిగూడెం సికె న్యూస్ :**ఏలూరు జిల్లా కొయ్యలగూడెం లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు స్వర్ణాంధ్ర సృష్టికర్త తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి 75వ జన్మదినోత్సవం సందర్భంగా కొయ్యలగూడెం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పారేపల్లి నరేష్ ఆధ్వర్యంలో కొయ్యలగూడెం పట్టణంలో వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది .
ముందుగా ఎస్సీ వర్గీకరణ చేసిన నేపథ్యంలో మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు ఉప్పాడ వెంకట్రావు, మరియు ఎస్సీ సోదరులతో కలిసి కేక్ కటింగ్ నిర్వహించడం జరిగింది .
మెగా డీఎస్సీ విడుదల చేసిన నేపథ్యంలో తెలుగు యువత , టిఎన్ఎస్ఎఫ్ మరియు మహిళలతో కలిసి చంద్రబాబు గారు ఫ్లెక్సీ కి పాలాభిషేకం మరియు పాలాభిషేకం నిర్వహించడం జరిగింది
అనంతరం స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో చింతలపూడి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ పరిశీలకులు మరియు పోలవరం మాజీ ఏఎంసీ చైర్మన్ పారేపల్లి రామారావు, మండల ప్రధాన కార్యదర్శి బొబ్బర రాజు, గంగిరెడ్ల మేఘాదేవి, చింతల వెంకటరమణ , జనసేన మండల పార్టీ అధ్యక్షులు తోట రవి, బిజెపి మండల పార్టీ అధ్యక్షులు గొలిశెట్టి వాసు, కూటమి నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు..

## పొగాకు రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలి



**హనుమంతుని పాడు సికె న్యూస్ :**పొగాకు పండించిన రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని సిపిఎం హనుమంతునిపాడు మండల కార్యదర్శి బడుగు వెంకటేశ్వర్లు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.మండలంలోని దాసల్లపల్లి కూట గుండ్ల దొడ్డి చింతల హాజీపురం సీతారాంపురం గ్రామాలు ఈ సందర్భంగా పరిశీలించారు.బడుగు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గత సంవత్సర కాలంలో పొగాకు రైతులు సరైనటువంటి ధర కల్పించడం వలన నష్టాల నుండి బయటపడినారని కానీ ఈ సంవత్సరం నాకు పంట పండించిన రైతులకు అపారమైన నష్టం వాటిల్లుతుందని దీనికి ప్రభుత్వమే ప్రధాన కారణమని తెలిపినారు సరైనటువంటి మార్కెట్ ధర కల్పించలేకపోవడం గత సంవత్సరంతో పోల్చుకుంటే ధరలు పూర్తిస్థాయిలో పడిపోవడం అధికారులు బయ్యర్లు కుమ్మక్కై రైతులను మోసం చేస్తున్నారని ఆరోపించారు బర్లీ పొగాకు కాల్చేటి పొగాకు రెండిటికీ భారీగా ధరలు తగ్గించారని ఆరోపించారు ఒక ఎకరం పొగాకు సాగు చేయాలంటే సుమారు లక్ష రూపాయలు ఖర్చుతో కూడుకున్న పనిని రైతులు తెలిపినారన్నారు ప్రకృతి సహకరిస్తే ఎకరములో పది క్వింటాలు దిగుబడి వస్తుందని ప్రకృతి వైపరీత్యాలను తట్టుకునే నిలబడితేనే చేతికి పొగాకు వస్తుందన్నారు ఈ సంవత్సరం దిగుబడి తగ్గటంతో పాటు రేటు కూడా తగ్గిపోవడంతో రైతుల్లో ఆందోళన మొదలైందని తెలిపారు పొగాకుబేళ్లను గిట్టుబాటు రాకపోవటంతో రైతులు ఇండ్లలో పెట్టుకొని గిట్టుబాటు ధర కోసం ఎదురు చూస్తున్నారని తెలిపారు కాల్చుడి పొగాకులు మాడు పచ్చ తెలుపు రంగులు వచ్చినటువంటి వాటిని కొనుగోలు చేయటం లేదని రైతులు ఆవేదన వ్యక్తపరుస్తున్నారని తెలిపారు.ఈ ప్రాంతంలో ప్రధానమైనటువంటి పొగాకు పంట రైతులుకు ఆశాజనకంగా ఉండగా కేవలం ఈ సంవత్సరం మాత్రమే రైతులు దివాళి తీసే పరిస్థితి ఏర్పడిందన్నారు రైతుల దగ్గర పంట ఉన్నంతకాలం దాన్యమైన పొగాకైనా మిర్చి అయిన గిట్టుబాటు కల్పించడం లేదని ప్రభుత్వమే బాధ్యత తీసుకొని కొనుగోలు చేయడం లేదని దళారులు ఈ సందర్భాన్ని అదునుగా చేసుకొని ధర పూర్తిస్థాయిలో తగ్గించి కొనుగోలు చేస్తున్నారని తెలిపారు దేశంలో ప్రతి ఉత్పత్తికి తన సరుకు ధర నిర్ణయించుకునే అధికారం ఉత్పత్తిదాడుకి ఉంటుందని కానీ రైతుకు మాత్రం తన పండించిన పంటకు ధర నిర్ణయించే హక్కు లేకుండా పోయిందని ఆందోళన వ్యక్తపరిచారు ప్రభుత్వం వెంటనే దృక్యం చేసుకొని గిట్టుబాటు ధర కల్పించకపోతే రైతులను సమీకరించి పొగాకు బోర్డు దగ్గర ఆందోళన చేయాల్సి వస్తుందని హెచ్చరించారు.

# వక్ఫ్ సవరణ చట్టంతో పేద ముస్లీంలకు మేలు

**- పాత వక్ఫ్ చట్టం అమలు.. చెట్టుపేరు చెప్పి కాయలు అమ్ముకోవడమే**
**- వందలో 70శాతం మందికీ అన్యాయమే జరిగేది**
**- బీజేపీ కొత్త చట్టంతో మైనార్టీ మహిళలకు ఉపయోగం**
**- ప్రజలకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత కార్యకర్తలే తీసుకోవాలి**
**- బిజెపి ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు**
**- వక్ఫ్ చట్ట సవరణ%-%జన జాగరణ అంశంపై వర్క్‌షాప్**
**- ముఖ్యఅతిధులుగా హాజరైన రాష్ట్ర నాయకులు**
**- చరవాణిలో సందేశానిచ్చిన పొంగులేటి**
**- దేశ ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం**




**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం:** వక్ఫ్ బోర్డు సవరణ చట్టం అమలుతో పేద ముస్లీంలు ముఖ్యంగా మైనార్టీ మహిళకు ఎంతో మేలు చేకూరుతుందని, పాత వక్ఫ్‌బోర్డు అమలు అంటే చెట్టుపేరు చెప్పి కాయలు అమ్ముకునే చందంగానే ఉంటుందని బీజేపీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరు కోటేశ్వరరావు, పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఎం శ్రీనివాస్ గౌడ్, హైకోర్టు న్యాయవాది, బీజేపీ రాష్ట్ర నాయకులు సుంకర మౌనిక విమర్శించారు. వక్ఫ్ చట్ట సవరణ 2025 జన జాగరణ అభియాన్ పేరుతో ఖమ్మం నగరంలోని హెూటల్ మినార్ గ్రాండ్‌లో ఆదివారం బీజేపీ ఆధ్వర్యంలో వర్క్‌షాప్ జరిగింది. ఈ సందర్భంగా పార్టీ జిల్లా అధ్యక్షులు నెల్లూరు కోటేశ్వరరావు అధ్యక్షతన, వర్క్‌షాప్ కన్వీనర్ ఇవి.రమేష్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో అతిధులు కార్యకర్తలకు పలు సూచనలు చేశారు. తొలుత వక్ఫ్ సవరణ చట్టాన్ని పార్లమెంటు, రాజ్యసభల్లో ప్రవేశపెట్టి వాటిని ఆమోదించిన భారత ప్రధాని నరేంద్రమోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం బీజేపీ తమిళనాడు, కర్నాటక సహ ఇన్‌ఛార్జ్ పొంగులేటి సుధాకర్‌రెడ్డి వక్ఫ్‌బోర్డు సవరణ చట్టం వలన ముస్లీం మైనార్టీలకు వనగూరే ఉపయోగాలు, పకడ్బందీగా అమలు కాకపోతే వచ్చే నష్టాలను గురించి చరవాణిలో తన సందేశం ద్వారా తెలిపారు. వక్ఫ్ సవరణ బిల్లును ఆమోదించిన బీజేపీ ప్రభుత్వానికి ధన్యవాదాలు, ముస్లిం మైనార్టీలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యానికి మేమే కారణం అని జబ్బలు చరుచుకునే కాంగ్రెస్ నేతలు, వారికి వత్తాసు పాడుతూ పబ్బం గడుపుకునే కమ్యూనిస్టు పార్టీలు, ఇక రాష్ట్రంలో కాంగ్రెస్ తొత్తు పార్టీ అయిన బీఆర్ఎస్‌లు కలిసి వక్ఫ్ చట్ట సవరణ గురించి ముస్లిం మైనార్టీలను భయాందోళనలకు గురి చేస్తూ దేశాన్ని అగ్నిగుండంగా మార్చేందుకు ప్రయత్నిస్తున్నాయని విమర్శించారు. వందలో 70శాతం మందికి అన్యాయం జరిగితే కేవలం ధనిక ముస్లింలకు మాత్రమే మేలు జరిగేదని వివరించారు. ఇక 1925లోనే బ్రిటిష్ పాలకులు వక్ఫ్ చట్టాన్ని ప్రారంభించారని, 2013లో యూపీఏ హయాంలో కాంగ్రెస్ ప్రభుత్వం దాన్ని చట్టంగా మార్చి వక్ఫ్ బోర్డుకు అనేక హక్కులను కల్పించి దోచుకోవడానికి నాందీ పలికిందని విమర్శించారు. వక్ఫ్‌బోర్డు వలన ముస్లీంలకు అన్యాయం తప్ప ఉపయోగం ఏమాత్రమూ లేదన్నారు. ఈ విషయాన్ని ప్రజలకు తెలియపరిచేందుకు, వారిని ఛైతన్యపరిచేందుకు బీజేపీ శ్రేణులు సైనికుల్లా పని చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం హైకోర్టు అడ్వకేట్ మౌనిక సుంకర, రాష్ట్ర కార్యదర్శి ఎం.శ్రీనివాస్‌గౌడ్‌లు మాట్లాడుతూ ఇప్పటి వరకు అమల్కైన వక్ఫ్‌బోర్డు చట్టంతో పేద, మధ్యతరగతి ముస్లీంలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా మైనార్టీ కుటుంబాల్లో యువతుల వివాహం చేసే హక్కు కూడా వక్ఫ్‌బోర్డు నిర్ణయం మేరకే జరిగేదని, తల్లిదండ్రుల ఆస్తుల్లో మహిళలకు హక్కు లేకుండా వక్ఫ్‌బోర్డు కఠినంగా వ్యవహరించేదని విమర్శించారు. ఎక్కడ ఖాళీ జాగా కనిపించినా అది వక్ఫ్‌బోర్డుదేనంటూ ధౌర్జన్యం చేసేవారని, అప్పటి చట్టంలో వక్ఫ్‌బోర్డు నిర్ణయాలను కోర్టు వ్యవస్థ కూడా ప్రశ్నించే అవకాశం లేకుండా ఉండేదని వివరించారు. దేశ పౌరుల ప్రతిష్టను కాంగ్రెస్‌తో సహా ప్రతిపక్ష నేతలు ప్రపంచదేశాలకు తాకట్టు పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అగ్ర నేతలు తమ డిఎన్ఏ పరీక్ష చేయించుకుంటే ఏదేశానికి చెందినవారో తేట తెల్లమవుతుందని, అలాంటి వారు బీజేపీని విమర్శించడం తమ అహంకారానికి నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో పాలేరు, సత్తుపల్లి, మధిర నియోజకవర్గాల ఎమ్మెల్యే అభ్యర్థులు నున్నా రవి కుమార్, నంబూరి రామలింగేశ్వరరావు, విజయరాజు, వర్క్‌షాప్ కన్వీనర్ ఇవి.రమేష్, కో%-%కన్వీనర్లు వీరవెల్లి రాజేష్ గుప్తా, కొలిపాక శ్రీదేవి, ఎస్‌కె.యాకూబ్ పాషా, పమ్మి అనిత తదితరులు పాల్గొన్నారు.

# తప్పు చేసిన వారికి శిక్ష తప్పదు




**- అందులో సోనియా, రాహుల్..ఎవరున్నా సరే**
**- చట్టం తన పని తాను చేసుకుంటూ పోతుంది**
**- నేషనల్ హెరాల్డ్ ద్వారా వేల కోట్ల కుంభకోణం**
**- బిజెపి జిల్లా అధ్యక్షుడు నెల్లూరి ఆగ్రహం**
**- కృషిభవన్ కూడలిలో రాస్తారోకో**

**సీకె న్యూస్ ప్రతినిధి ఖమ్మం:** తప్పు చేసిన వారికి ఎప్పటికైనా శిక్ష తప్పదని, నేషనల్ హెరాల్డ్ పత్రిక పేరుతో కాంగ్రెస్ పార్టీ భారీ కుంభ కోణానికి పాల్పడిరదని, రూ.90 కోట్ల పెట్టుబడి పెట్టి, వేల కోట్ల ఆస్తులను దోచుకుంటుంటే న్యాయవ్యవస్థ చూస్తూ ఊర్కుంటుందా?, అందుకే ఎన్ఫోర్స్‌మెంట్ డ్కెరెక్టరేట్ (ఈడీ) విచారణ జరుపుతుందని బిజెపి ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు పేర్కొన్నారు. ఈ కుంభకోణంలో కాంగ్రెస్ అధినాయకులు సోనియా గాంధీ, రాహుల్ గాంధీలే కాదు ఇంకెవరున్నా చట్టం తన పని తాను చేసుకుంటూ పోతుందని, తప్పు చేసిన వారికి కచ్చితంగా శిక్ష పడుతుందని స్పష్టం చేశారు. నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియా, రాహుల్ పేర్లు రావడం పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన కాంగ్రెస్ మాజీ ఎంపీలు అంజన్ కుమార్, అద్దంకి దయాకర్‌ల తీరుకు నిరసనగా ఆదివారం బిజెపి ఆధ్వర్యంలో హెూటల్ మినార్ గ్రాండ్ నుండి కృషి భవన్ కూడలి వరకు ర్యాలీగా వచ్చి పార్టీ శ్రేణులతో కలిసి ఆయన రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా నెల్లూరి కోటేశ్వరరావు మాట్లాడుతూ నేషనల్ హెరాల్డ్ కేసులో మనీలాండరింగ్ జరిగిందని, రూ.90 లక్షలు పెట్టుబడి పెట్టి, వేల కోట్లు ఎలా దోచుకుంటారని ప్రశ్నించారు. ఈ అంశంపై తెలంగాణ కాంగ్రెస్ పార్టీకి చెందిన కొందరు నేతలు దేశ ప్రధాని నరేంద్రమోడీపైన విమర్శలు చేయడాన్ని ఆయన ఖండిరచారు. ముఖ్యంగా కాంగ్రెస్ మాజీ ఎంపీలు అంజన్ కుమార్ యాదవ్, అద్దంకి దయాకర్‌లు నరేంద్ర మోడీ గురించి చేసిన అనుచిత వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని తక్షణమే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. స్థాయిని మరిచి ప్రధానిపై విమర్శలు చేసిన వారు ఒళ్లు దగ్గర పెట్టుకొని ఉండాలని, లేనిపక్షంలో బీజేపీ కుటుంబం ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని, రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్‌కు నిరసన సెగ తగలక తప్పదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకురాలు, హైకోర్టు అడ్వకేట్ మౌనిక సుంకర, రాష్ట్ర కార్యదర్శి ఎం.శ్రీనివాస్‌గౌడ్, పాలేరు, సత్తుపల్లి, మధిర నియోజకవర్గాల ఎమ్మెల్యే అభ్యర్థులు నున్నా రవి కుమార్, నంబూరి రామలింగేశ్వరరావు, విజయరాజు, వర్క్‌షాప్ కన్వీనర్ ఇవి.రమేష్, కో%-%కన్వీనర్లు వీరవెల్లి రాజేష్ గుప్తా, కొలిపాక శ్రీదేవి, ఎస్‌కె.యాకూబ్ పాషా, పమ్మి అనిత తదితరులు పాల్గొన్నారు.

# పేదల ఆస్తుల పరిరక్షణే కేంద్ర లక్ష్యం

- **బోర్డు అవినీతికి అడ్డుకట్ట వేయనున్న నూతన చట్టం.**
- **బీజేపీ జాతీయ నాయకుడు పొంగులేటి సుధాకర్ రెడ్డి .**
- **ఖమ్మం వేదికగా వక్ఫ్ చట్ట అవగాహన సదస్సు.**

**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం , ఏప్రిల్ 20.** ఒక్క ముస్లింల ఆస్తులే కాదు%ౌ% వారి గౌరవం, భద్రత, హక్కుల పరిరక్షణకు కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల్లో వక్ఫ్ చట్టం మార్పులు ప్రముఖ పాత్ర పోషిస్తున్నాయని బీజేపీ జాతీయ నాయకుడు పొంగులేటి సుధాకర్ రెడ్డి స్పష్టం చేశారు. ఆదివారం నాడు ఖమ్మంలోని మినార్ గ్రాండ్ హెూటల్‌లో జరిగిన "వక్ఫ్ చట్టంపై అవగాహన సదస్సు"లో ఆయన టెలిఫోన్ ద్వారా మాట్లాడారు."వక్ఫ్ బోర్డు గతంలో కొందరి చేతుల్లో ఒక సంస్థగా మారింది. వాస్తవానికి అది పేద ముస్లింల ఆస్తుల పరిరక్షణకు పనిచేయాల్సింది. అయితే పాత చట్టంలోని లోపాలు, వ్యవస్థల్లో ఉన్న అక్రమాలు కారణంగా లక్షల కోట్ల విలువైన భూములు ఆక్రమితుల చేతిలోకి వెళ్లాయి. ఇప్పుడు తీసుకొచ్చిన సవరణల ద్వారా ఈ దుస్థితికి పూర్తిగా అడ్డుకట్ట పడుతుంది," అని ఆయన వివరించారు.



కొత్త చట్టంతో వక్ఫ్ బోర్డు అధికారాలు పారదర్శకంగా వినియోగించబడతాయని, డిజిటల్ ఆధారాలతో రికార్డులను ప్రజల ముందుంచే వ్యవస్థ ఏర్పాటవుతుందని ఆయన తెలిపారు.
"బీజేపీ ప్రభుత్వం ముస్లింల పట్ల నిబద్ధత చూపించడంలో వెనుక పడలేదు. మైనారిటీ సంక్షేమం మా ప్రభుత్వ ప్రాధాన్యతలలో ఒకటి," అని పొంగులేటి వ్యాఖ్యానించారు.
"ప్రస్తుతం వక్ఫ్ బోర్డులపై నమ్మకం తగ్గిపోవడానికి ప్రధాన కారణం - రికార్డుల లోపాలు, విచారణల లేటుగా నడవటం, బోర్డు సభ్యుల నియామకాల్లో పారదర్శకత లేకపోవడమే. అయితే, తాజా సవరణలతో ట్రిబ్యునల్ స్వయంప్రేరితంగా విచారణ చేపట్టగలుగుతుంది. ఇది చట్టపరంగా ఒక పెద్ద ముందడుగు," అని న్యాయవాదులు వివరించారు.
అంతేగాకుండా, పేద ముస్లింలకు తక్షణ న్యాయం అందించేందుకు స్థానిక విచారణ సంస్థలు, డిజిటల్ ఆధారిత వ్యవస్థలు ఉపయోగపడతాయని అభిప్రాయపడ్డారు.ఈ సమావేశంలో హైకోర్టు న్యాయవాదులు మౌనిక సుంకర, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి ఎం. శ్రీనివాస్ గౌడ్, జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు, నున్నా రవికుమార్, నంబూరి రామలింగేశ్వరరావు, విజయరాజు, ఇవి. రమేష్ వీరవెల్లి రాజేష్ గుప్తా, కొలిపాక శ్రీదేవి, ఎస్‌కె. యాకూబ్ పాషా, పమ్మి అనిత తదితరులు పాల్గొన్నారు.